ప్రతి అక్షరం ప్రజాహితం

RNI No: APTEL -2023/89112 www.andhrapragathi.com

నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

సంపుటి - 02 సంచిక -241 పేజీలు - 08 వెల - 04/- గురువారం 3 జులై 2025

# 15 లక్షల బంగారు కుటుంబాలే లక్ష్యం

## ఏడాది కాలంగా ఇదే మా పాలసీ: సీఎం చంద్రబాబు




కుప్పంలో సీఎం చంద్రబాబు పర్యటన

దేశంలోనే కుప్పాన్ని ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతామని స్పష్టీకరణ

ఈ ఏడాదిలోనే కుప్పం చివరి ఆయకట్టుకు హంద్రీనీవా జలాలు

స్వర్ణ కుప్పం ప్రాజెక్టు కింద రూ. 1292 కోట్లతో అభివృద్ధి పనుల ప్రారంభం

అభివృద్ధి ద్వారా వచ్చిన ఆదాయంతోనే సంక్షేమం అమలు చేస్తామన్న చంద్రబాబు

విధ్వంసమైన రాష్ట్రాన్ని తిరిగి వికాసం వైపు నడిపిస్తున్నామని వెల్లడి

**కుప్పం జూలై2 ఆంధ్ర ప్రగతి :** తన నియోజకవర్గమైన కుప్పాన్ని దేశంలోనే ఒక ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు హామీ ఇచ్చారు. బుధవారం నాడు కుప్పంలో పర్యటించిన ఆయన, 'స్వర్ణ కుప్పం' ప్రాజెక్టులో భాగంగా పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన ప్రజావేదిక సభలో మాట్లాడుతూ, విధ్వంసానికి గురైన రాష్ట్రాన్ని తిరిగి వికాసం వైపు నడిపిస్తున్నామని స్పష్టం చేశారు. కుప్పం నియోజకవర్గ ప్రజల చిరకాల స్వప్నమైన హంద్రీనీవా నీళ్లను ఈ ఏడాదిలోనే అందిస్తామని ముఖ్యమంత్రి భరోసా ఇచ్చారు. రూ. 3,890 కోట్ల వ్యయంతో హంద్రీనీవా పనులను పూర్తి చేసి, నియోజకవర్గంలోని చివరి ఆయకట్టు వరకు సాగునీరు పారిస్తామని తెలిపారు. "అభివృద్ధి చేసే వారికే సంక్షేమం గురించి మాట్లాడే హక్కు ఉంటుంది. మిగతాది 2లో...



## వైద్య విద్యార్థుల భవిష్యత్తుతో ఆడుకోవద్దు ..!

### ప్రభుత్వానికి జగన్ హెచ్చరిక

పోలీసులతో దాడులు చేయించడం దారుణమని ఆగ్రహం

పర్మినెంట్ రిజిస్ట్రేషన్ నంబర్లు ఇవ్వకుండా వేధిస్తున్నారని ఆరోపణ

ప్రైవేట్ కాలేజీలకు లబ్ధి చేకూర్చేందుకే ప్రభుత్వ కుట్ర అని వివరణ

తాము తెచ్చిన మెడికల్ కాలేజీలను టీడీపీ అడ్డుకుంటోందని విమర్శ


2లో

## ఏపీలో లక్ష ఫామ్ పాండ్స్ నిర్మాణం పూర్తి..

రైతులకు అండగా నిలుస్తాం: పవన్ కల్యాణ్

లక్ష వ్యవసాయ కుంటలను రైతులకు అందుబాటులోకి తెచ్చామన్న పవన్

రైతుల సహకారంతోనే ఇది సాధ్యమయిందని ప్రశంస

కేంద్రం నుంచి సంపూర్ణ సహకారం అందుతోందని వ్యాఖ్య


2లో

## జైలు నుంచి విడుదలైన వల్లభనేని వంశీ...

ఇళ్ల పట్టాల కేసుకు సంబంధించి బెయిల్ మంజూరు చేసిన నూజివీడు కోర్టు

ఫిబ్రవరి 16న అరెస్ట్ అయిన నాటి నుంచి 140 రోజులుగా జైల్లో ఉన్న వంశీ


2లో

## కార్పోరేట్ ఆస్పత్రులతో పోటీగా ప్రభుత్వాసుపత్రులు

హెల్త్ టూరిజం హబ్‌గా హైదరాబాద్ అభివృద్ధి

బంజరాహిల్స్‌లో ఎఐజి ఆస్పత్రిని ప్రారంభించిన సీఎం

నాగేశ్వర్ వైద్య సేవలను అభినందించిన రేవంత్


2లో

## ఏపీ కేడర్ ఐపీఎస్ అధికారి సిద్ధార్థ్ కౌశల్ రాజీనామా!

- సర్వీస్ ఉండగానే ఐపీఎస్‌కు గుడ్ బై
- డీజీపీకి రాజీనామా లేఖ
- వ్యక్తిగత కారణాల వల్లే రాజీనామా


2లో

## హజ్ యాత్ర సంపూర్ణ విజయవంతం

యాత్ర ముగించుకొని స్వస్థలాలకు చేరిన 1618 యాత్రికులు -ప్రత్యేక ఏర్పాట్లు చేసి పర్యవేక్షించిన కూటమి ప్రభుత్వం

హజ్-2026 కు దరఖాస్తు చేసుకోండి - రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్



## మృతుల కుటుంబాలకు కోటి పరిహారం

☛అన్ని బీమా క్లెయిమ్‌లు అందిస్తాం☛క్షతగాత్రుల వైద్య ఖర్చుల బాధ్యత మాదే☛ప్రమాదంలో 40 మంది మృతి..33మందికి గాయాలు☛ప్రభుత్వ దర్యాప్తుకు పూర్తిగా సహకరిస్తాం☛కంపెనీ సెక్రటరీ వివేక్ కుమార్ ప్రకటన



**హైదరాబాద్, జూలై2 ఆంధ్ర ప్రగతి :** పాశమైలారంలో జరిగిన ప్రమాదంపై సిగాచీ కంపెనీ స్పందించింది. పరిశ్రమలో పేలుడు కారణంగా 40 మంది మృతి చెందారని, మరో 33 మంది గాయపడినట్లు పేర్కొంది. మిగతాది 2లో...

## కర్నూలు జిల్లా ఉపాధ్యాయురాలు కల్యాణికి అరుదైన గౌరవం

ఆమె కృషిని ప్రశంసించిన మంత్రి లోకేశ్

నివాసానికి ఆహ్వానించి సన్మానం

ప్రభుత్వ విద్య బలోపేతం బాధ్యత టీచర్లదేనని వ్యాఖ్య



**అమరావతి, జూలై2 ఆంధ్ర ప్రగతి :** ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేసే పవిత్ర బాధ్యత టీచర్లపైనే ఉందని మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి లోకేశ్ చెప్పారు. మొదటి ఏడాదిలో సంస్కరణలు పూర్తిచేశామని, అభ్యసన ఫలితాలు సాధించడమే ఇక ఏకైక లక్ష్యమన్నారు. మిగతాది 2లో...

# హజ్ యాత్ర సంపూర్ణ విజయవంతం

**యాత్ర ముగించుకొని స్వస్థలాలకు చేరిన 1618 యాత్రికులు -ప్రత్యేక ఏర్పాట్లు చేసి పర్యవేక్షించిన కూటమి ప్రభుత్వం**

**హజ్-2026 కు దరఖాస్తు చేసుకోండి -రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్**

**అమరావతి జూలై2 ఆంధ్ర ప్రగతి :**
పవిత్ర హజ్ కు వెళ్లిన 1618 మంది ఆంధ్రప్రదేశ్ యాత్రికులు క్షేమంగా యాత్ర ముగించుకుని తిరిగి స్వస్థలాలకు చేరుకున్నారు. బుధవారం హైదరాబాద్ శంషాబాద్ ఎయిర్పోర్టుకు యాత్రికుల చివరి బృందం చేరుకోవడంతో హజ్-2025 ముగిసింది. రాష్ట్రానికి చెందిన 1,618 మంది హజ్ యాత్రికులు సౌదీ అరేబియా లోని పవిత్ర మక్కా, మీనా, అరఫాత్, ముజ్ దలిఫా, మదీనా తదితర పవిత్ర ప్రాంతాల్లో తమ భక్తి పర్యటన పూర్తి చేశారు. సీఎం నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం హజ్ యాత్రకు సంబంధించి అక్కడికి వెళ్లే వారందరికీ ఎలాంటి లోటుపాట్లు లేకుండా పగడ్బందీగా , ప్రణాళికాబద్ధంగా సౌకర్యాల కల్పనకు పెద్ద పీట వేసిన విషయం తెలిసిందే. ముఖ్యంగా రాష్ట్రానికి యాత్రికుల పర్యటన, పర్యవేక్షణ కోసం ప్రభుత్వం నియమించిన రాష్ట్ర హజ్ ఇన్స్పెక్టర్ల సేవల పట్ల సంతృప్తి వ్యక్తం అయినట్లు రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పేర్కొన్నారు. మైనారిటీ సంక్షేమ శాఖ నేతృత్వంలో ఏపీ హజ్ కమిటీ ద్వారా ప్రభుత్వం హైదరాబాద్, బెంగళూరు



ఎంబార్కేషన్ కేంద్రాల నుండి అక్కడి రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో ఏపీ హజ్ యాత్రికులకు విస్తృత ఏర్పాట్లు చేయడం జరిగింది. హజ్ యాత్ర విజయవంతం చేయడంలో ప్రముఖ పాత్ర నిర్వహించిన రాష్ట్ర హజ్ కమిటీకి, సెంట్రల్ హజ్ కమిటీకి, సౌదీ అరేబియా ప్రభుత్వానికి, తెలంగాణ, కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వాలకు మంత్రి ఫరూక్ ధన్యవాదాలు తెలిపారు.

### హజ్- 2026 కుదరఖాస్తు చేసుకోండి - మైనారిటీ మంత్రి ఫరూక్

హజ్ యాత్ర -2026 కు ఆసక్తి కలిగిన వారు దరఖాస్తులు చేసుకోవాలని రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ కోరారు. ఈ జూలై రెండవ వారంలో హజ్-2026 ప్రకటన వెలువడే అవకాశం ఉందన్నారు. హజ్ యాత్ర చేయాలనుకునే ఆసక్తిగల వ్యక్తులు కనీసం 2025 డిసెంబర్ 31 వరకు చెల్లుబాటు అయ్యే వారి పాస్పోర్ట్లను, మొదటి విడతగా రూ. 1.50 లక్షల మొత్తాన్ని సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. హజ్-2026 కు ఆసక్తిగల యాత్రికులందరూ విజయవాడ ఎంబార్కేషన్ కేంద్రం ను తమ మొదటి ప్రాధాన్యతగా ఎంచుకోవాలని మంత్రి ఫరూక్ కోరారు. విజయవాడ ఎంబార్కేషన్ కేంద్రం నుండి హజ్ యాత్రకు వెళ్లే ప్రతి యాత్రికునికి కూటమి ప్రభుత్వం రూ.లక్ష ఆర్థిక సహాయం అందిస్తుందన్నారు. ఆసక్తిగల యాత్రికులు రాష్ట్రానికి కేటాయించిన పూర్తి కోటాను సద్వినియోగం చేసుకోవాలని మంత్రి ఎన్ఎండి ఫరూక్ కోరారు.

# కార్పోరేట్ ఆస్పత్రులతో పోటిగా ప్రభుత్వాసుపత్రులు

**హైదరాబాద్, జూలై2 ఆంధ్ర ప్రగతి :**వివిధ ప్రాంతాల్లో ప్రభుత్వ ఆసుపత్రులు నిర్మాణంలో ఉన్నాయని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. కార్పొరేట్ ఆసుపత్రులతో పోటీపడి ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యం అందిస్తామని స్పష్టంచేశారు .ఒకప్పుడు ఉన్న ఫ్యామిలీ డాక్టర్ వ్యవస్థపోయి ఇప్పుడు స్పెషలిస్ట్ డాక్టర్స్ రోజులు వచ్చాయన్నారు. హెల్త్ ప్రొఫైల్ క్రియేట్ చేయడం ద్వారా దీన్ని బ్రేక్ చేయొచ్చని సీఎం అన్నారు. ప్రపంచ దేశాలతో పోటీ పడగలుగుతున్నామని చెప్పడానికే మిస్ వరల్డ్ పార్టిసిపెంట్స్‌కు ఏఐజీ హాస్పిటల్ విజిట్ లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేశామని ముఖ్యమంత్రి తెలిపారు. గరంలోని బంజారాహిల్స్‌లో ఏఐజీ ఆస్పత్రిని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడు తూ.. నగర ప్రజలకు రెండో అతిపెద్ద హాస్పిటల్‌ను అందుబాటులోకి తీసుకొచ్చినందుకు డాక్టర్ నాగేశ్వర్ రెడ్డిని అభినందించారు. హైదరాబాద్, తెలంగాణకు నాగేశ్వర్ రెడ్డి గొప్ప పేరు తీసుకొచ్చారని.. ఆయన సేవలను గుర్తించి కేందప్రభుత్వం పద్మవిభూషణ్ ఇచ్చిందని తెలిపారు. నాగేశ్వర్ రెడ్డి భారతరత్నకు అర్హులన్నారు. ఆయనకు భారతరత్న వచ్చేలా తెలంగాణ నుంచి తన వంతు ప్రయత్నం చేస్తానని చెప్పారు. 66 దేశాల నుంచి పేషంట్స్ ఏఐజీ ఆసుపత్రిలో చికిత్సకు వస్తున్నారని ఇది గర్వకారణ మన్నారు. ఇకపోతే గోశామహల్ లో నూతన ఉస్మాని యా ఆసుపత్రిని నిర్మించబోతు న్నామని.. పనులు కూడా ప్రారంభమయ్యాయని అన్నారు. నిర్మాణంలో ఉన్న వివిధ ఆసుపత్రులు పూర్తయితే మొత్తం 7 వేల పడకలు అందుబాటులోకి వస్తాయని చెప్పారు. తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్ రూపొందిస్తున్నామని.. అందులో హెల్త్ టూరిజం ఒక చాప్టర్‌గా ఉంటుందని సీఎం తెలిపారు. హైదరాబాద్‌ను హెల్త్ టూరిజం హబ్‌గా మార్చేందుకు ప్రయత్నిస్తున్నామని.. అందులో భాగంగానే డాక్టర్ నోరి దత్తాత్రేయుడిని క్యాన్సర్ కేర్ సలహాదారుడిగా నియమించామన్నారు. తెలంగాణ రాష్ట్రం చేపట్టే ప్రణాళికలో డాక్టర్ నాగేశ్వర్ రెడ్డిని కూడా భాగస్వాములు కావాల్సిందిగా ముఖ్యమంత్రి కోరారు. ఆరోగ్యశ్రీ ద్వారా రూ. 10 లక్షల వరకు ప్రభుత్వం పేదలకు ఉచిత వైద్యం అందిస్తోందన్నారు. సమస్య రాకుండా ముందు జాగ్రత్తలు చేపట్టాల్సిన అవసరం ఉందని.. ఇందుకు సరైన విధానంతో ముందుకు వెళుతున్నామని వెల్లడించారు. సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ మహిళలకు హెల్త్ ప్రొఫైల్ కార్డును క్రియేట్ చేయాలని భావిస్తున్నామన్నారు. ఒక యూనిక్ ఐడీతో ఈ హెల్త్ ప్రొఫైల్ కార్డులు ఉంటాయని తెలిపారు. వైద్య రంగం అభివృద్ధికి రూ.11500 కోట్లు కేటాయించామని.. రూ.21500 కోట్లు విద్యా రంగం అభివృద్ధికి కేటాయించామని తెలిపారు. పేదలకు ఉచిత వైద్యం, నాణ్యమైన విద్య అందించాలనే ప్రణాళికలతో ముందుకు వెళ్తున్నాని పేర్కొన్నారు. వైద్యులు ఏడాదిలో ఒక నెల రోజులు సామాజిక బాధ్యతగా ప్రభుత్వ ఆసుపత్రులలో సేవలందించాలన్నారు. సాంకేతిక రంగంలో ప్రపంచంలో హైదరాబాద్ కూడా ఒక వేదికగా మారిందని అన్నారు. మిడిల్ ఈస్ట్ దేశాల నుంచి హైదరాబాద్‌కు డైరెక్ట్ కనెక్టివిటీ పెంచేలా కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడుతున్నామని.. కనెక్టివిటీ పెరిగితే హైదరాబాద్ మరింత అభివృద్ధి చెందుతుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

# 15 లక్షల బంగారు కుటుంబాలే లక్ష్యం

అప్పులు తెచ్చి సంక్షేమం చేస్తామనడం సరైన పరిపాలన కాదు," అని ఆయన అన్నారు. అభివృద్ధి ద్వారా ఆదాయాన్ని సృష్టించి, దానిని సంక్షేమ పథకాలకు ఖర్చు చేయడమే సరైన ఆర్థిక విధానమని స్పష్టం చేశారు. తమ ప్రభుత్వం గత ఏడాదిగా ఇదే పాలసీని అనుసరిస్తోందని వివరించారు. 'స్వర్ణ కుప్పం' ప్రాజెక్టు కింద నియోజకవర్గంలో మొత్తం రూ. 1292 కోట్ల విలువైన అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు చంద్రబాబు వెల్లడించారు. ఇప్పటికే రూ. 125 కోట్ల విలువైన పనులు పూర్తయ్యాయని తెలిపారు. ఈ ప్రాజెక్టులో భాగంగా నియోజకవర్గంలోని రహదారులన్నింటినీ సీసీ, బీటీ రోడ్లుగా మార్చనున్నామని, రాష్ట్రవ్యాప్తంగా గుంతలు లేని రహదారులను నిర్మించడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. ప్రజల ఆశీస్సులతోనే ఏడాదిగా సుపరిపాలన అందిస్తున్నామని ఆయన అన్నారు.

ఈ సందర్భంగా మహిళల కోసం 'దీపం 2.0' పథకాన్ని ప్రస్తావించారు. గతంలో తాము ప్రవేశపెట్టిన 'దీపం' పథకం ద్వారా గ్యాస్ కనెక్షన్లు అందిస్తే, ఇప్పుడు 'దీపం 2.0' ద్వారా అర్హులైన మహిళలందరికీ ఉచితంగా గ్యాస్ సిలిండర్లు అందిస్తున్నామని చెప్పారు. దీనివల్ల కుప్పం నియోజకవర్గంలోని ప్రతి ఇంటిలోనూ వంట గ్యాస్ అందుబాటులోకి వచ్చిందని చంద్రబాబు సంతోషం వ్యక్తం చేశారు. సుపరిపాలనలో భాగంగానే ప్రజల ముందుకు వచ్చానని, ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకుంటానని ఆయన స్పష్టం చేశారు.

ండు రోజుల పర్యటనలో భాగంగా బుధవారం బెంగళూరు నుంచి కుప్పం చేరుకున్న సీఎంకు జిల్లా, కుప్పం నియోజకవర్గ నేతలు, కలెక్టర్ సహా ఇతర ఉన్నతాధికారులు స్వాగతం పలికారు. స్వర్ణ కుప్పం ప్రాజెక్టులో భాగంగా మొత్తం రూ.1292.74 కోట్ల విలువైన వివిధ అభివృద్ధి, సంక్షేమ, ప్రత్యేక పథకాలను ముఖ్యమంత్రి ప్రారంభించారు. వీటిలో ఇప్పటికే రూ.125.13 కోట్ల విలువైన అభివృద్ధి పనులు పూర్తి అయ్యాయి. రూ.47 కోట్లతో 30 కిలోమీటర్ల మేర హంద్రీనీవా కాలువ లైనింగ్ పనులు పూర్తయ్యాయి. రూ. 42.5 కోట్ల వ్యయంతో 46 కిలోమీటర్ల మేర సీసీ రహదారులు, 65 కిలోమీటర్ల బీటీ రోడ్లు పూర్తి అయ్యాయి. అలాగే తాగునీటి సరఫరా నిమిత్తం రూ.8.97 కోట్లతో పనులు పూర్తి అవగా.. గోకులం షెడ్లు రూ.7.63, వీధిదీపాలు రూ.3.7 కోట్లు, రూ.1.64 కోట్లతో పాఠశాల కాంపౌండ్ వాల్ నిర్మాణం పూర్తి అయ్యింది.

1000 మంది మహిళా లబ్దిదారులకు కొత్తగా గ్యాస్ కనెక్షన్లను, 3041 మంది లబ్దిదారులకు కొత్తగా పెన్షన్లను ముఖ్యమంత్రి అందజేశారు. 7,488 ఎస్సీ ఎస్టీ గృహాలకు రూ.21.80 కోట్ల వ్యయంతో పీఎం సూర్యఘర్ యోజన కింద సోలార్ రూఫ్ టాప్ ప్యానళ్లు ఏర్పాటు చేశారు. వచ్చే ఏడాది జనవరి నాటికల్లా సోలార్ ప్యానళ్లు ఏర్పాటు పూర్తి చేసేలా కార్యాచరణ రూపొందించారు. అలాగే కుప్పం నియోజకవర్గంలో చెత్త సేకరణకు 130 ఎలక్ట్రిక్ ఆటోలను సీఎం ప్రారంభించారు. ఇంటింటి చెత్త సేకరణకు ఎలక్ట్రిక్ ఆటోలను వినియోగిస్తున్న తొలి నియోజకవర్గంగా కుప్పం అవతరించనుంది. కామన్ ట్రీట్‌మెంట్ సెంటర్‌లో చెత్తను రీసైకిల్ చేయటం ద్వారా జీరో ల్యాండ్ ఫిల్ పాలసీ అమలు చేస్తున్న నియోజకవర్గంగా కుప్పం నిలువనుం దన్నారు. అలాగే పేటీఎం సంస్థ సీఎస్ఆర్ నిధులతో అడ్వాన్స్ లైఫ్ సపోర్టు అంబులెన్సులను సీఎం ప్రారంభించారు. 400 అంగన్‌వాడీ కేంద్రాల్లో కేర్ అండ్ గ్రో కార్యక్రమాన్ని కూడా మొదలుపెట్టారు. పీఎం కుసుమ్ పథకం కింద రూ.564 కోట్లతో వ్యవసాయ ఫీడర్లకు సౌర విద్యుత్ అందేలా కార్యాచరణ రూపొందించారు. దీని ద్వారా 32,106 వ్యవసాయ పంపుసెట్లకు సౌర విద్యుత్ అందనుంది. కుప్పంలో టూరిజం అభివృద్ధికి తోడ్పడనున్న లీ కంఫర్ట్ 3 స్టార్ రిసార్ట్‌ను సీఎం చంద్రబాబు ప్రారంభించారు. 1387 మంది దివ్యాంగులకు ఉపకరణాలను అందజేశారు. అలాగే 400 మంది డ్వాక్రా మహిళలకు ఈ -సైకిళ్లు సీఎం చేతుల మీదుగా పంపిణీ జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీ దగ్గుమల్ల ప్రసాద్, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, అధికారులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలకు కోటి పరిహారం

**(మొదటి పేజి తరువాయి)**మృతుల కుటుంబాలకు రూ.కోటి చొప్పున ఎక్స్‌గ్రేషియా ప్రకటించింది. ప్రమాదంలో గాయపడిన వారికి పూర్తి వైద్యం అందిస్తామని, అన్ని బీమా క్లెయిమ్ ఇస్తామని స్పష్టం చేసింది. బాధిత కుటుంబాలకు అన్నివిధాలా అండగా ఉంటామని సిగాచీ కంపెనీ హామీ ఇచ్చింది. ఈ మేరకు సిగాచీ తరఫున కంపెనీ సెక్రటరీ వివేక్ కుమార్ ఓ ప్రకటన విడుదల చేశారు. 'ప్రమాదంలో 40 మంది మృతి చెందారు. 33 మందికి గాయాలయ్యాయి. మృతుల కుటుంబాలకు పరిశ్రమ నుంచి కోటి పరిహారంతో పాటు అన్ని రకాల బీమా క్లెయిమ్ చెల్లిస్తాం. గాయపడ్డ వారికి పూర్తి వైద్యం అందిస్తాం. బాధిత కుటుంబాలకు అండగా ఉంటాం. పరిశ్రమ ప్రమాదంపై నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్‌కి లేఖ రాశాం. మూడు నెలల పాటు కంపెనీ కార్యకలాపాలు మూసివేస్తున్నాం. ప్రమాదానికి రియాక్టర్ పేలుడు కారణం కాదు. ప్రమాదంపై తెలంగాణ ప్రభుత్వం దర్యాప్తు చేస్తుంది. ప్రభుత్వం దర్యాప్తు నివేదిక కోసం వేచి చూస్తున్నాం' అని సిగాచీ కంపెనీ సెక్రటరీ వివేక్ కుమార్ ప్రకటనలో పేర్కొన్నారు. ప్రమాదం ఘటనకు సంబంధించి దర్యాప్తుకు సహకరిస్తామని.. నిబంధనలు పాటిస్తాం అని ప్రకటనలో తెలిపింది. ప్రమాదంలో గాయపడిన వారికి సాయం చేయటంతో పాటు వారి కుటుంబాలకు పునరా వాసం కల్పిస్తామని వివేక్ కుమార్ పేర్కొన్నారు. 35 ఏళ్లలో ఎలాంటి ప్రమాదం జరగలేదని.. ఇది ఘోర ప్రమాదని పేర్కొన్నా రు. 3 నెలల పాటు కంపెనీని తాత్కాలికంగా మూసివే స్తున్నా ప్రకటించారు. కంపెనీని పదేళ్ల క్రితం ఎలాంగో గౌడకు లీజుకు ఇచ్చామని.. కంపెనీ బాధ్యతలు ఆయనే చూస్తున్నారని తెలిపా రు. పేలుడు ఘటనలో ఎలాంగో గౌడ చనిపోవటంతో వివరాలు తెలియడం లేదని తెలిపారు. కంపెనీ ఉద్యోగి యశ్వంత్ ఇచ్చిన కంప్లైంట్ తో కేసు నమోదయ్యింది. కంపెనీలో వాడుతున్న పాత మిషనరీ కారణంగా పేలుడు సంభవించినట్లు ఎఫ్ఐఆర్ లో పోలీసులు పేర్కొన్నారు.

# వైద్య విద్యార్థుల భవిష్యత్తుతో ఆడుకోవద్దు ..!

**అమరావతి జూలై2 ఆంధ్ర ప్రగతి :**
చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం విదేశాల్లో వైద్య విద్యను పూర్తిచేసిన విద్యార్థుల పట్ల దారుణంగా వ్యవహరిస్తోందని, వారిపై పోలీసులతో దాడులు చేయించడం దుర్మార్గమని వైసీపీ అధినేత వైఎస్ జగన్ తీవ్రస్థాయిలో విమర్శించారు. బుధవారం సోషల్ మీడియా వేదికగా ఆయన స్పందిస్తూ, ప్రభుత్వ తీరును తప్పుబట్టారు. ఇది దౌర్భాగ్యపు ప్రభుత్వం కాదా అని ప్రశ్నిస్తూ, విద్యార్థుల భవిష్యత్తును నాశనం చేస్తున్నారని మండిపడ్డారు.

**పీఆర్ నంబర్ల జారీలో ఎందుకింత జాప్యం?**
విదేశాల్లో వైద్య విద్య పూర్తిచేసిన విద్యార్థులు, నేషనల్ మెడికల్ కమిషన్ (ఎన్ఎంసీ) మార్గదర్శకాల ప్రకారం ఫారిన్ మెడికల్ గ్రాడ్యుయేషన్ (ఎఫ్ఎంజీ) పరీక్షలో ఉత్తీర్ణులై, రాష్ట్రంలోనే ఇంటర్న్‌షిప్ కూడా పూర్తిచేశారని జగన్ గుర్తుచేశారు. అయినప్పటికీ, వారికి పర్మినెంట్ రిజిస్ట్రేషన్ (పీఆర్) నంబర్ ఇవ్వకుండా ప్రభుత్వం ఎందుకు వేధిస్తోందని నిలదీశారు. ఇది కేవలం ఒక లాంఛనమే అయినా, దాన్ని కూడా పూర్తిచేయకుండా వారిని ఇబ్బందులకు గురిచేయడం ప్రభుత్వ వివక్షకు నిదర్శనమని అన్నారు. ప్రభుత్వ తప్పులను ప్రశ్నించినందుకు విద్యార్థులపై దాడులు చేయించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు.

**ప్రైవేట్ కాలేజీల కోసమే కుట్ర అని ఆరోపణ**
గత ఏడాది కాలంగా ప్రభుత్వం ఈ విద్యార్థుల పట్ల వివక్ష చూపుతోందని జగన్ ఆరోపించారు. ఇంటర్న్‌షిప్ పేరుతో వారిచేత వెట్టిచాకిరి చేయించుకుంటూ, ప్రైవేటు మెడికల్ కాలేజీలకు లాభం చేకూర్చేందుకే ఉద్దేశపూర్వకంగా పీఆర్ నంబర్లు ఇవ్వడంలేదని విమర్శించారు. తల్లిదండ్రులు అప్పులు చేసి, ఆస్తులు అమ్మి పిల్లలను డాక్టర్లుగా చూడాలని విదేశాలకు పంపిస్తే, ప్రభుత్వం వారిని అంటరానివారిగా చూస్తూ కెరీర్‌ను నాశనం చేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇది విద్యార్థులను నిరుత్సాహపరిచే కుట్రలో భాగమేనని ఆయన అభిప్రాయపడ్డారు.

**మెడికల్ కాలేజీల అంశంపైనా విమర్శలు**
రాష్ట్ర విద్యార్థులు విదేశాలకు వెళ్లే అవసరం లేకుండా, తమ ప్రభుత్వం 17 ప్రభుత్వ మెడికల్ కాలేజీల ఏర్పాటుకు శ్రీకారం చుట్టిందని జగన్ తెలిపారు. వాటి ద్వారా 2,550 సీట్లు అందుబాటులోకి తెచ్చే ప్రక్రియను ప్రారంభించి, ఐదు కాలేజీలను కూడా మొదలుపెట్టామని గుర్తుచేశారు. మిగిలిన కాలేజీలు పూర్తిచేసే దశలో ఉండగా, అధికారంలోకి వచ్చిన చంద్రబాబు ప్రభుత్వం వాటిని పూర్తిగా అడ్డుకుందని ఆరోపించారు. దేశ చరిత్రలోనే... కేంద్ర ప్రభుత్వం కేటాయించిన సీట్లను వద్దని చెప్పిన ఏకైక ప్రభుత్వం టీడీపీ ప్రభుత్వమని, పులివెందుల మెడికల్ కాలేజీకి కేటాయించిన సీట్లను కూడా వద్దంటూ ఎన్ఎంసీకి లేఖ రాశారని విమర్శించారు. అవినీతి, స్కామ్‌ల కోసం ప్రభుత్వ కాలేజీలను ప్రైవేటీకరించే కుట్ర జరుగుతోందని ఆయన ఆరోపించారు.

**తక్షణమే సమస్యను పరిష్కరించాలని డిమాండ్**
కష్టపడి చదివి వచ్చిన విద్యార్థులను అడిగినందుకు పోలీస్ స్టేషన్లలో పెట్టించడం దారుణమని జగన్ అన్నారు. విద్యార్థులు, వారి తల్లిదండ్రులపై ప్రభుత్వానికి ఇంత పగ ఎందుకని ప్రశ్నించారు. ఇంటర్న్‌షిప్ పూర్తిచేసిన వారికి వెంటనే రిలీవింగ్ ఆర్డర్లు ఇచ్చి, ఎన్ఎంసీ నిబంధనల ప్రకారం పర్మినెంట్ రిజిస్ట్రేషన్ నంబర్లను తక్షణమే జారీ చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# సిద్దార్థ్ కౌశల్ రాజీనామా!

**అమరావతి జూలై2 ఆంధ్ర ప్రగతి :**
ఆంధ్రప్రదేశ్ కేడర్‌కు చెందిన సీనియర్ ఐపీఎస్ అధికారి సిద్ధార్థ్ కౌశల్ తన సర్వీసుకు స్వచ్ఛందంగా రాజీనామా చేశారు. రెండు దశాబ్దాలకు పైగా పోలీస్ శాఖలో అందించిన సేవలకు ఆయన ముగింపు పలికారు. ఇది పూర్తిగా తన వ్యక్తిగత నిర్ణయమని, ఎలాంటి ఒత్తిళ్లు లేవని ఆయన స్పష్టం చేశారు. ఈ మేరకు మంగళవారం ఆయన ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు. చాలాకాలంగా ఆలోచించిన తర్వాతే ఈ నిర్ణయం తీసుకున్నానని సిద్ధార్థ్ కౌశల్ తన ప్రకటనలో తెలిపారు. తన భవిష్యత్ జీవిత లక్ష్యాలకు, కుటుంబ సభ్యుల ఆకాంక్షలకు అనుగుణంగానే సర్వీసు నుంచి వైదొలగుతున్నట్లు వివరించారు. కొన్ని మీడియా మాధ్యమాల్లో వస్తున్నట్లుగా వేధింపులు లేదా బాహ్య ఒత్తిళ్ల కారణంగా తాను రాజీనామా చేశానన్న ప్రచారాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. "ఈ వార్తలు పూర్తిగా నిరాధారమైనవి, తప్పుదారి పట్టించేవి. నా నిర్ణయం పూర్తిగా స్వతంత్రమైనది, వ్యక్తిగతమైనది, స్వచ్ఛందమైనది" అని ఆయన స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో పనిచేయడం ఒక గౌరవంగా భావిస్తున్నానని కౌశల్ పేర్కొన్నారు. "ఐపీఎస్ అధికారిగా పనిచేయడం నా జీవితంలో అత్యంత సంతృప్తినిచ్చిన, విలువైన ప్రయాణం. నేను ఈ రాష్ట్రాన్ని ఎప్పుడూ నా సొంతిల్లుగానే భావించాను. ఇక్కడి ప్రజలు ఎప్పటికీ నా హృదయంలో ప్రత్యేక స్థానంలో ఉంటారు" అని ఆయన అన్నారు. తన వృత్తి జీవితంలో తనకు సహకరించిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి, సీనియర్ అధికారులకు, సహోద్యోగులకు, సిబ్బందికి, రాష్ట్ర ప్రజలకు ఆయన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. "మీ మద్దతు, విశ్వాసమే నన్ను ఒక అధికారిగా, వ్యక్తిగా తీర్చిదిద్దాయి" అని ఆయన పేర్కొన్నారు. భవిష్యత్తులోనూ కొత్త మార్గాల్లో సమాజానికి సేవ చేస్తానని సిద్ధార్థ్ కౌశల్ ఆశాభావం వ్యక్తం చేశారు. 2012 బ్యాచ్ ఐపీఎస్ అధికారి అయిన సిద్ధార్థ్ కౌశల్, గతంలో కృష్ణా, ప్రకాశం, వైస్సార్ కడప జిల్లాల ఎస్పీగా, రాష్ట్ర లా అండ్ ఆర్డర్ ఐజీగా బాధ్యతలు నిర్వర్తించారు. ఆయన తన అధికారిక ప్రకటనలో భవిష్యత్ ప్రణాళికల గురించి ఏమీ ప్రస్తావించనప్పటికీ, ఢిల్లీ కేంద్రంగా ఒక కార్పొరేట్ సంస్థలో చేరవచ్చని ఊహాగానాలు వినిపిస్తున్నాయి. అయితే ఈ వార్తలపై ఎలాంటి అధికారిక సమాచారం లేదు.

# ఏపీలో లక్ష ఫామ్ పాండ్స్ నిర్మాణం పూర్తి..

**అమరావతి జూలై2 ఆంధ్ర ప్రగతి :**
రాష్ట్రంలో గ్రామీణాభివృద్ధికి తమ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. ఇందులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా లక్ష ఫామ్ పాండ్స్ (వ్యవసాయ కుంటలు) నిర్మాణం పూర్తి చేసి రైతులకు అందుబాటులోకి తెచ్చినట్టు వెల్లడించారు. ఈ మేరకు ఆయన ఎక్స్ వేదికగా తెలిపారు. ఈ వ్యవసాయ కుంటలు కరవు పరిస్థితుల్లో కూడా రైతులకు ఆసరాగా నిలుస్తాయని పవన్ పేర్కొన్నారు. వీటి నిర్మాణం ద్వారా నిస్సారమైన భూములకు సైతం జీవం పోయవచ్చని, భూగర్భ జలాల మట్టం పెరగడంలో ఇవి కీలక పాత్ర పోషిస్తాయని వివరించారు. ఈ ఫామ్ పాండ్స్ వల్ల ఇప్పటివరకు సుమారు 1 టీఎంసీ నీటిని నిల్వ చేసే సామర్థ్యం పెరిగిందని, అదే సమయంలో గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి హామీ శ్రామికులకు పని



కల్పించినట్టు అయిందని ఆయన తెలిపారు. రైతుల సహకారంతోనే ఈ బృహత్కార్యం సాధ్యమైందని పవన్ అన్నారు. వ్యవసాయ కుంటల ఆవశ్యకతను గ్రహించి, తమ పొలాల్లో వాటిని తవ్వించుకోవడానికి ముందుకు వచ్చిన రైతులందరికీ ఆయన ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా, ఈ యజ్ఞంలో పాలుపంచుకున్న గ్రామీణాభివృద్ధి శాఖ ప్రధాన కార్యదర్శి మొదలుకొని క్షేత్రస్థాయి సహాయకుల వరకు సిబ్బందికి, ఉపాధి హామీ కూలీలకు ఆయన పేరుపేరునా అభినందనలు తెలియజేశారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద రాష్ట్రంలో పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు చేపట్టేందుకు కేంద్ర ప్రభుత్వం నుంచి సంపూర్ణ సహకారం అందుతోందని పవన్ పేర్కొన్నారు. ఇందుకు గాను ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి, కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌కు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే, రాష్ట్ర ప్రభుత్వం తరఫున అన్ని విధాలుగా అండగా నిలుస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబుకి ధన్యవాదాలు తెలియజేశారు.

# కర్నూలు జిల్లా ఉపాధ్యాయురాలు కల్యాణికి అరుదైన గౌరవం

**(మొదటి పేజి తరువాయి)**
ప్రాథమిక విద్యలో అద్భుత ఫలితాలు సాధిస్తున్న కర్నూలు జిల్లా పత్తికొండ మండలం జేఎం తండాలోని ఏకోపాధ్యాయ పాఠశాల ఉపాధ్యాయురాలు ఎం.కల్యాణిని బుధవారం ఉండవల్లిలోని నివాసంలో ఆయన సన్మానించారు. వృత్తిపట్ల అంకితభావంతో పనిచేస్తున్న ఆమెను మంత్రి స్వయంగా తన నివాసానికి ఆహ్వానించారు. పట్టుదలతో పాఠశాలను అద్భుతంగా తీర్చిదిద్దారని కొనియాడారు. 'షైనింగ్ టీచర్' పేరుతో అభినందించారు. ఆమె నుంచి పలు సలహాలు, సూచనలు స్వీకరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో 9,600 ప్రాథమిక పాఠశాలల్లో తరగతికి ఒక టీచర్‌ను కేటాయించామని చెప్పారు. విద్యార్థులకు హోంవర్క్ ఇచ్చే అంశాన్ని కూడా పరిశీలిస్తామన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో అర్హత కలిగిన టీచర్లున్నారని, ప్రైవేటు కంటే నాణ్యమైన విద్య లభిస్తోందని, సన్న బియ్యంతో మధ్యాహ్న భోజనం అందిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలపై నమ్మకం కలిగేలా ప్రభు త్వం చర్యలు తీసుకుంటోందని, వాటి బలోపేతానికి సీరియస్‌గా పనిచేస్తోందని చెప్పారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రభ
తెలుగు దినపత్రిక
గురువారం 3 జులై 2025

# శ్రీ కాత్యాయని మెడికల్స్ మరియు సర్జికల్స్ ను

## ప్రారంభించిన మంత్రి ఎన్ఎండి ఫరూక్, మాజీ ఎమ్మెల్యే భూమా.

### చిన్నారి వైష్ణవికి వీల్ చైర్ పంపిణీ చేసిన మంత్రి ఎన్ఎండి ఫరూక్.







**ఆంధ్ర ప్రగతి నంద్యాల జూలై 02:** నంద్యాల పట్టణంలోని గాంధీచౌక్ వద్ద బుధవారం శ్రీ కాత్యాయని మెడికల్స్ మరియు సర్జికల్స్ అధునాతన షాపును ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్, మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి ప్రారంభించినట్లు కాత్యాని మెడికల్స్ అధినేత/ సెవెన్ హిల్స్ హాస్పిటల్ చైర్మన్ రెంటాల మారుతి కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ.. కాత్యాయని సంస్థల అధినేత మారుతీ కుమార్ కష్టపడే మనస్తత్వమే వారిని ఈ స్థాయికి తెచ్చిందని తెలిపారు. అతి తక్కువ ధరకే మన్నికైన, నాణ్యమైన మందులను అందుబాటులోకి తెచ్చామని ప్రజలందరూ షాపును తప్పకుండా సందర్శించాలన్నారు. మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మారెడ్డి మాట్లాడుతూ.. రెంటాల మారుతి కుమార్ కృషి పట్టుదల కలిగిన వ్యక్తి అని, అతని యొక్క శ్రమ వల్లనే ఈరోజు కాత్యాయని సంస్థలు ఎంతగానో అభివృద్ధి చెందాయని, అదేవిధంగా రాష్ట్రవ్యాప్తంగా ప్రతి జిల్లాలోని కాత్యాయని సంస్థలను ప్రారంభించాలని కోరుతున్నాను అన్నారు. షాపు ప్రారంభోత్సవం అనంతరం పెద్దకోటల గ్రామానికి చెందిన వైష్ణవి అనే చిన్నారికి రెడ్ క్రాస్ వైస్ చైర్మన్ అయిన మారుతి కుమార్ సహకారంతో వీల్ చైర్ ను మంత్రి చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా రెంటాల మారుతి కుమార్ మాట్లాడుతూ.. నంద్యాల జిల్లాలోనే ఇది శ్రీ కాత్యాయని మెడికల్ అండ్ సర్జికల్ స్టోర్ అతి పెద్ద ఫార్మసీ స్టోర్ అని మెడికల్ మరియు సర్జికల్ హెూల్ సేల్ మరియు రిటైల్ లో ప్రజలకు అందుబాటులో, సరసమైన ధరలకు నాణ్యమైన వస్తువులు విక్రయిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు భూమా బ్రహ్మానందరెడ్డి , తెలుగుదేశం పార్టీ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ , టిడిపి పట్టణ అధ్యక్షుడు ఖలీల్, రెడ్ క్రాస్ చైర్మన్ దస్తగిరి పర్ల , కోశాధికారి నాగేశ్వరావు, కార్యవర్గ సభ్యుడు ఉస్మాన్ భాష, జనసేన నాయకులు సుధా మోహన్ రెడ్డి పట్టణ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.









## హిందూ స్మశాన వాటికను అభివృద్ధి చేయాలని మంత్రి ఫరూక్ కు వినతిపత్రం.



**ఆంధ్ర ప్రగతి నంద్యాల జులై 02:** నూనెపల్లె లో ఉన్న హిందూ స్మశాన వాటికలో రోడ్లు, కాలువలు, కల్వర్టు, బాత్రూంలు , లెట్రిన్లు, డ్రెస్సింగ్ రూమ్స్ తదితరవి ఏర్పాటుచేసి నూనెపల్లె హిందూ స్మశాన వాటికన అభివృద్ధి చేయాలని నూనెపల్లె వైకుంఠ దామం కమిటీ అధ్యక్షులు తోట పార్థసారథి, సెక్రటరీ బాలకొండ రెడ్డి ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ మంత్రి ఎన్ఎండి ఫరూక్ కు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. స్పందించిన మంత్రి ఎన్ఎండి ఫరూక్ త్వరలోనే సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తోట వెంకటసుబ్బయ్య , కంబకపోయినా శ్రీనివాసులు, గుద్దేటి వెంకటేశ్వర్లు , జయప్రకాష్ , ఉసకాని వెంకటేశ్వర్లు, బ్యాంకు తిమ్మయ్య, పత్తి మహేష్, జే నడిపి తిమ్మయ్య, ఫైర్ బాలు, విట్ట నారాయణ గౌడ్ , చెరుకు రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

## మొహరం పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలి..

### ఎస్ఐ ఎన్ .రామ్మోహన్ రెడ్డి..

**ఆంధ్ర ప్రగతి మహానంది జులై 02:**



మహానంది మండలం గ్రామాల్లోని ప్రజలందరూ మొహరం పండుగ వేడుకలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని మహానంది ఎస్ ఐ ఎన్. రామ్మోహన్ రెడ్డి బుధవారం పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. శాంతిభద్రతలకు విఘాతం కలుగకుండా పండుగను అందరూ కలిసి ఐక్యమత్యంతో జరుపుకోవాలన్నారు. ఎవరైనా గ్రామాల్లో అల్లర్లకు సృష్టిస్తే అలాంటి వారిపై చట్టపరమైన చర్యలు ఉంటాయన్నారు. చిన్న చిన్న గొడవలకు పోయి మీ జీవితాలు,భవిష్యత్తును నాశనం చేసుకోవద్దన్నారు. వేడుకల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా చూసుకోవాల్సిన బాధ్యత నిర్వాహకులదేనని తెలిపారు. ప్రజలందరూ పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలని సూచించారు.

## నంద్యాలలో 28 , 30 , 33 వార్డులలో సుపరిపాలనలో తొలి అడుగు...ఇంటింటికీ తెలుగుదేశం.

### పథకాలను ఇంటింటికీ వెళ్లి ప్రజలకు వివరించిన నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్.

**ఆంధ్ర ప్రగతి నంద్యాల జులై 02:**
నంద్యాలలో 28 , 30 , 33 వార్డులలో సుపరిపాలనలో తొలి అడుగు అనే కార్యక్రమాన్ని 28 వార్డు టిడిపి ఇంచార్జ్ మాజీ కౌన్సిలర్ కృపాకర్, 30 వార్డు టిడిపి ఇంచార్జ్ మాజీ కౌన్సిలర్ కొండారెడ్డి, 33 వార్డు టిడిపి ఇంచార్జ్ జోసఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు ఇంటింటికి తిరుగుతూ సమస్యలను తెలుసుకుంటూ వారే స్వయంగా మై టిడిపి యాప్ నందు నమోదు చేయడం జరిగింది.





ఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ ఎన్టీఆర్ భరోసా పింఛన్, మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్లు, తల్లికి వందనం పథకాల అమలుపై ప్రజలను అడిగి తెలుసుకున్నారు. అలాగే ఈ నెలలోనే అన్నదాత సుఖీభవ, ఆగస్టు 15 వ తేదీ నుంచి మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ పథకం ప్రారంభిస్తున్నట్లు తెలియజేశారు. సూపర్ సిక్స్ పథకాల హామీని నెరవేర్చడంతో పాటు రాష్ట్రంలోని ప్రతి కుటుంబంలో సంతోషం వెల్లివిరియడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. సీఎం నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ బాబు , మంత్రి ఎన్ఎండి ఫరూక్ సారధ్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సహకారంతో ఏపీ కొత్త చరిత్ర సృష్టిస్తోందన్న ఎన్ఎండి ఫిరోజ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## నంద్యాల వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పొలంబడి కార్యక్రమం.

**ఆంధ్ర ప్రగతి నంద్యాల రూరల్ జూలై 2:**
నంద్యాల మండలం పోలూరు మరియు ఉడుమల్పురం గ్రామాల యందు మండల వ్యవసాయ అధికారి నంద్యాల వారు ప్రసాద్ రావు ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి నంద్యాల వారు మాట్లాడుతూ రైతులు వరి సాగుకు ముందు పచ్చిరొట్ట ఎరువులైన జీలుగ లేదా పిల్లి పెసర లేదా మినుము సాగు చేయాలని దీనివలన భూమిలో కర్బన శాతం పెరిగి నేల సారవంతం అవుతుందని తెలిపారు. అలాగే సాలు వరి సాగు చేయటం వలన సేద్యం ఖర్చులు తగ్గించి వచ్చునని తెలిపారు. నంద్యాల మండలంలో మొక్కజొన్న పంట సాగు విస్తీర్ణం పెరుగుతుందని, ప్రస్తుతం సాగు చేసిన మొక్కజొన్న పంటలో కత్తెర పురుగు నివారణకు సమగ్ర సస్యరక్షణ చర్యలు చేపట్టాలని, అందుకుగాను పొలంలో ఎకరాకు 6 లింగకర్షక బుట్టలు ఏర్పాటు చేసుకోవాలని, అక్కడక్కడ పక్షిస్తావారాలు ఏర్పాటు చేసుకోవాలని, మొదటిదశలో లీటరు నీటికి 5 మి.లీ వేపనూనె పిచికారి చేసుకోవాలని , పురుగు



ఉధృతి అధికంగా ఉన్నచో ఏమామెక్టిన్ బెంజోయేట్ 0.5 గ్రా. లీటరు నీటికి కలిపి పిచికారి చేసుకోవాలని తెలిపారు. అలాగే రైతులు ఎరువులు మరియు పురుగుమందులు విచక్షణారహితంగా వాడకుండా ప్రకృతి వ్యవసాయ పద్ధతులు పాటించి పంటలు సాగు చేయాలని, అలాగే నానో యూరియా మరియు నానో డి.ఏ.పి ఎరువుల వాడుక వలన పర్యావరణ మరియు భూమి కాలుష్యం తగ్గించి నాణ్యమైన దిగుబడులు పొందగలరని సూచించారు. పశువైద్య సహాయకురాలు శ్రీలక్ష్మి పశువులలో సోకే వ్యాధులు వాటి నివారణ చర్యలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి ప్రవల్లిక, ఆత్మ బి.టి. య%శీ%. ఉమామహేశ్వరి, గ్రామ వ్యవసాయ సహాయకులు తేజస్విని, సంజీవ మరియు రైతులు పాల్గొన్నారు.

# బుగ్గ రాముడు ఆధ్వర్యంలో ఏబీఎన్ ఆంధ్రజ్యోతి వారి
# అక్షరమే అండగా పరిస్కారమే అజెండాగా కార్యక్రమం.

**ముఖ్యఅతిధిగా రాష్ట్ర న్యాయ, మైనార్టీ శాఖ మంత్రిఎన్ఎండి ఫరూక్, నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్.**







**ఆంధ్ర ప్రగతి నంద్యాల టౌన్ జూలై 02:** నంద్యాల పట్టణంలోని 38 వ వార్డు వై.యస్.ఆర్ నగర్ నందు వార్డు నాయకులు తాటికొండ బుగ్గరాముడు ఆద్వర్యంలో ఏబీఎన్ ఆంధ్రజ్యోతి వారి అక్షరమే అండగా పరిస్కారమే అజెండాగా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా రాష్ట్ర న్యాయ, మైనార్టీ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ , నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ వార్డు నందు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మొదటి సంవత్సరంలోనే చేసిన అభివృద్ధి గురించి వివరించారు వార్డు నందు దాదాపుగా 3 కోట్ల రూపాయలతో రోడ్లు, కాలువలు పూర్తి చూపించాం అని అన్నారు. ఆంతేకాక స్మశాన వాటికకు 9 లక్షలు నందమూరి నగర్ మెయిన్ రోడ్డుకు దాదాపుగా 1 కోటి రూపాయలు ఇటీవల కాలంలో ఏర్పాటు చేపించడం జరిగింది అని ఆయన అన్నారు. అంతే కాకుండా వార్డు నందు గల నిరుపయోగంగా ఉన్న మున్సిపల్ పార్క్ కూడా ప్రత్యేక నిధులు కేటాయించి అభివృద్ధి చేస్తాం అని ఆయన అన్నారు. అలాగే వార్డు నందు ఉన్న ప్రజల దగ్గర నుండి నేరుగా వినతి పత్రాలు స్వీకరించి సమస్యలు త్వరలోనే పరిష్కరిస్తామని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శేషన్న, అసిస్టెంట్ కమిషనర్ వెంకట దాసు, 38 వార్డు టిడిపి నాయకులు దేరెడ్డి శివ నాగిరెడ్డి, మరాఠీ సూరి, 37 వార్డు టిడిపి ఇంచార్జ్ మామిడి నాగరాజు కుమార్, మామిడి ఉషారాణి, పట్టణ అధ్యక్షులు మనియర్ ఖలీల్, పట్టణ మహిళ అధ్యక్షురాలు విజయ గౌరి యాదవ్, మహేష్ బాబు, హిమమ్ హుస్సేన్, చిన్న రాముడు, హుజర్ బాష, శివ, షేక్ షరీఫ్, మోజేష్, షేక్షావలి తదితర టీడీపీ నాయకులు కార్యకర్తలు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ప్రభుత్వం ఏర్పడిన సంవత్సరంలోనే
# 80% హామీలను నేరవెర్చాం.

**సుపరిపాలనలో తొలి అడుగు. -రాష్ట్ర న్యాయ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్.**




**ఆంధ్ర ప్రగతి నంద్యాల జులై 02:** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మరియు విద్య మరియు ఐటీ మంత్రి నారా లోకేష్ ఆదేశాల మేరకు మంత్రి ఎన్ఎండి ఫరూక్ గురు బుధవారం నాడు నంద్యాల 24 వ వార్డు టిడిపి ఇంచార్జ్ సాయిరామ్ రాయల్ , జ్యోతి రాయల్ గార్లు సాయిబాబా నగర్ నందు ఏర్పాటుచేసిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.సుపరిపాలనకు తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను వివరించిన మంత్రి ఎన్ఎండి ఫరూక్ ప్రతి ఇంటిలో ఉన్న సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకుని మై టిడిపి యాప్ లో స్వయంగా వారి సమస్యలను నమోదు చేసిన మంత్రి ఎన్ఎండి ఫరూక్. తొలి అడుగులో భాగంగా వచ్చిన ఫిర్యాదులను త్వరగా పరిష్కరించాలని అధికారులకు సూచించారు.ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ.. పేదరికానికి కూడా ముగింపు ఇచ్చేలా మద్దతు ధరలు, పంటబీమా, ఉచిత బోర్‌వెల్లు పెన్షన్లు, ఆరోగ్యశ్రీ, పిహెచ్సి ల్లో మెరుగైన సేవలు విద్యార్థులకు తల్లికి వందనం , స్కూళ్ల ఆధునికీకరణ, మహిళలకు డ్వాక్రా బలోపేతం, ఉచిత రేషన్, మహిళా భద్రత, యువతకు స్కిల్ డెవలప్‌మెంట్, ఉద్యోగ అవకాశాలు, తాగునీటి పథకాలు, గ్రామీణ రహదారుల అభివృద్ధి, స్మార్ట్ గ్రామాల దిశగా కూటమి ప్రభుత్వం ముందడుగు వేస్తోందన్నారు. రానున్న ఐదు సంవత్సరాల్లో రాష్ట్రాన్ని మరింతగా అభివృద్ధి చేసేలా కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. సంవత్సరాల కాలంలో నంద్యాలలో నియోజకవర్గంలో రోడ్లు, కాలువలు, మంచినీటి వసతి లాంటి చాలా అభివృద్ధి కార్యక్రమాలను చేశామన్నారు . రానున్న నాలుగు సంవత్సరాల్లో భారీగా నిధులు తెచ్చే విధంగా ప్రణాళికా బద్ధంగా పని చేస్తున్నామన్నారు.



ఇది మొదటి అడుగు మాత్రమేనని రాబోయే నాలుగేళ్లు అభివృద్ధి పథంలో తిరుగులేని ప్రయాణం చేస్తామని తెలిపారు. ప్రతి సమస్యకు పరిష్కారమే లక్ష్యంగా ప్రతి ఇంటికీ అభివృద్ధే గమ్యంగా పని చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ శివశంకర్ యాదవ్ ,మార్కెట్ యార్డ్ చైర్మన్ హరిబాబు అజ్మీర్ , స్వామి నాయక్ కృపాకర్ , మంజుల సుబ్బరాయుడు , శ్రీదేవి నాగార్జున, తోట చిన్న సుబ్బయ్య , జయ ప్రకాష్ , బ్యాంకు తిమ్మయ్య , జనార్ధన్ గౌడ్ , సుంకన్న , లాయర్ బాబు , కోమలి మధు, నాగరత్నమ్మ , విజయ గౌరీ, భారతి , జ్యోష్న ,రవికుమార్, బూతు ఇంచార్జ్ జాకీర్ హుస్సేన్, కరిష్మా భాను, కృష్ణవేణి, జయలక్ష్మి, అరుణ్ రషీద్, పాములేటి, రాధిక, పయలాల మధు, ఆటో మా భాష, ఉప్పరి పేట మా భాష, షేక్ కరీ మొగల్ కమాన్ తదితరులు పాల్గొన్నారు.

# సిఓ లక్ష్మికుమారిపై విధులను బహిష్కరించాలి.

**పని భారం తగ్గించాలి. అధికారుల, రాజకీయ వేధింపులు ఆపాలి. సీఐటీయూ డిమాండ్.**

**ఆంధ్ర ప్రగతి నంద్యాల జూలై 02:** సిఆర్పి భవాని పైన దురుసుగా ప్రవర్తించి ఇబ్బందులకు గురిచేసిన, ఆర్ పి షేక్ రహమతు బీ ను 30 వేలు ఇవ్వాలని లేకుంటే విధులనుంచి తొలగిస్తానని బెదిరించిన సి.ఓ. లక్ష్మి కుమారి పై చర్యలు తీసుకోవాలని, సి అర్ పి ల పై పెరిగిన పని భారాన్ని తగ్గించాలని అదనపు పనులు చేయించరాదని అధికారుల,రాజకీయ వేధింపులను ఆపాలని కోరుతూ ఏ.పీ. మెప్మా ఆర్పి ఉద్యోగుల సంఘం (సిఐటియు) ఆధ్వర్యంలో మెప్మా కార్యాలయం ముందు నిరసన తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐటియు పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు లక్ష్మణ్, కే మహమ్మద్ గౌస్, యూనియన్ అధ్యక్షురాలు సుజాత, కార్యదర్శి హైమావతి లతోపాటు సిఆర్పీలు ప్రసన్న కుమారి, సులోచన, సత్యవతి, సువర్ణ, మాధవి, జ్యోతి, అరుణ,పుష్పలత, రహమత్ బి,భవాని, అనిత, మహేశ్వరి తో పాటు 80 మంది సిఆర్పిలు పాల్గొనడం



జరిగింది.అనంతరం సిఐటియు అధ్యక్ష కార్యదర్శులు లక్ష్మణ్, కే మహమ్మద్ గౌస్ యూనియన్ అధ్యక్షురాలు సుజాత లు మాట్లాడుతూ 15వ వార్డులో విధులు నిర్వహిస్తున్న ఆర్పి షేక్ రహమత్ బీ ని సి. ఓ.లక్ష్మి కుమారి 30వేల రూపాయలు ఇవ్వాలని ఇవ్వకుంటే సిఆర్పి గా నిన్ను తొలగిస్తానని, ఎంత పని చేసినా 0% చూపిస్తానని, ఎవరికి చెప్పుకుంటావో చెప్పుకో, ఎవరు ఏమి చేయలేరు. నీ శాలరీ కూడా రాకుండా నేను ఆపుతాను అని సి.ఓ లక్ష్మీ కుమారి బెదిరించడం జరిగింది. ఆ తర్వాత ఈ విషయమై ఆర్పి లలో చర్చ జరుగుతుండగా 28వ వార్డులో విధులు నిర్వహిస్తున్న భవాని అందరికీ తెలియజేసిందని, మాట్లాడిందని ఆఫీసు దగ్గరికి వచ్చిన సందర్భంలో గొంతు పట్టుకుని మెడకు చున్నిని చుట్టి లాగి చెప్పలేని పదజాలంతో తిడుతూ వెంట్రుకలు పట్టుకుని చెంప మీద కొట్టడం జరిగింది. ఆ తర్వాత చేతివేలు ను విరవడంతో చాలా ఇబ్బందులు ఎదుర్కోవడం జరిగింది. ఈ ఘటనల వలన ఆర్పీలలో భయం నెలకొంది. కావున ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఉండాలంటే వెంటనే సి.ఓ లక్ష్మీకుమారిపై చర్యలు తీసుకోవాలని వెంటనే సీఆర్పీలలో ఉన్న భయాన్ని పోగొట్టేలా చూడాలని కోరారు.

# నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న సెక్యూరిటీ గాడ్స్ కు ఎం ఓ యు ప్రకారం వేతనం ఇవ్వాలి.



**ఆంధ్ర ప్రగతి నంద్యాల జూలై 02:** నంద్యాల ప్రభుత్వ ఆస్పత్రి మరియు మెడికల్ కళాశాలలో పనిచేస్తున్న సెక్యూరిటీ గాడ్ కు ఎం ఓ యు ప్రకారం వేతనం నెలకు 18,500 ఇవ్వాలని అలాగే పెండింగ్లో ఉన్న వేతనాలు వెంటనే ఇవ్వాలని కోరుతూ.. నంద్యాల జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి ముందు ధర్నా నిర్వహించడం జరిగింది ఈ ధర్నాకు ముఖ్య అతిథులుగా సిఐటియు జిల్లా కార్యదర్శి వెన్న , బాల వేంకట్ సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు కే ఎం డి గౌస్ జన విజ్ఞాన వేదిక జిల్లా నాయకులు బి రామరాజు పాల్గొని మాట్లాడుతూ.. నంద్యాల జిల్లా ఆసుపత్రిలో పనిచేస్తున్న సెక్యూరిటీ గార్డ్స్ కుఎంఓయూ లో పొందుపరిచిన వేతనం 18,500 ఇవ్వాలని వారికి క్యాజువల్ లీవులు ఇవ్వాలని ఆరునెలకోసారి యూనిఫామ్ ఇవ్వాలని అలాగే సెక్యూరిటీ గార్డు ఎస్ ఓ అయినా కేజే రెడ్డి కార్మికులపై వేధింపులు గురి చేస్తున్నాడు. ఈ వేధింపులు వెంటనే ఆపాలని మహిళలను ఉదయం 6 గంటలకే డ్యూటీ కి రావాలని చెప్తున్నాడు అలాగే ఈవినింగ్ డ్యూటీ వాళ్లను 10 గంటల వరకు ఉండాలని కార్మికులను వేధిస్తున్నాడు కాబట్టి మామూలు రోజు డ్యూటీ ప్రకారమే ఉదయం 7 గంటలకు డ్యూటీ కి ఎక్కుతారని వారు అన్నారు. మహిళలు ఆరు గంటలకే డ్యూటీ కి రావాలంటే చాలా ఇబ్బందులు కలుగుతాయని దూరప్రాంతాల నుంచి వచ్చే మహిళలు ఆరు గంటలకు డ్యూటీకి రావాలంటే వారిని ఉద్యోగాల్లో నుంచి మానుకోండి అని దౌర్జన్యం చేస్తున్నాడని అలాగే ఎంఓయూ లో పొందుపరిచిన బెనిఫిట్స్ అన్ని సెక్యూరిటీ గార్డ్స్ కు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సెక్యూరిటీ గార్డ్స్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు చెన్నయ్య, నాగన్న, రమణ,సుబ్బారాయుడు, లక్ష్మి, హైమావతి, లోకేష్, పెద్దన్న, శ్రీను,తో పాటు సెక్యూరిటీ గార్డ్స్ అందరూ పాల్గొన్నారు.

# మహిళలు ఆర్థికాభివృద్ధి సాధిస్తే
# సమాజం ప్రగతిని సాధిస్తుంది.

**శిల్పా మహిళా సహకార్ బ్యాంక్ చైర్పర్సన్ నాగిని రవిసింగారెడ్డి.**

**ఆంధ్ర ప్రగతి నంద్యాల జూలై 02:**



మహిళలు ఆర్థికాభివృద్ధి సాధిస్తే కుటుంబం తద్వారా సమాజం ప్రగతిని సాధిస్తుందని శిల్పా మహిళా సహకార్ బ్యాంక్ చైర్పర్సన్ నాగిని రవిసింగారెడ్డి పేర్కొన్నారు. సోమవారం పట్టణంలోని శిల్పా సేవాసమితి కార్యాలయ ఆవరణంలో 148 మంది మహిళలకు 23లక్షల 80వేల రూపాయల విలువగల రుణాలకు సంబంధించిన చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో శిల్పా మహిళా బ్యాంక్ డైరెక్టర్ పూర్ణిమ, మేనేజర్ హరిలీల, శిల్పా సేవ సమితి మేనేజర్ లక్ష్మీనారాయణ, మహిళలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాగినిరవిసింగారెడ్డి మాట్లాడుతూ.. నంద్యాల ప్రజలను తమ కుటుంబ సభ్యులుగా భావించి గత 15 సంవత్సరాల నుండి శిల్పా సేవాసమితి ద్వార అనేక కార్యక్రమాలను నిర్విఘ్నంగా నిర్వహిస్తున్నామని తెలిపారు.రాజకీయంగా మూడు సార్లు ఓటమిని చవిచూసినా సేవాకార్యక్రమాల నిర్వహణలో ఎక్కడా ఒక్క ఆడుగు కూడా వెనుకకు వేయకుండా ప్రజలకు సేవలందిస్తున్నామని తెలిపారు. కేవలం మంచి చేయడమే శిల్పా కుటుంబానికి తెలుసని, నంద్యాల ప్రజల అభివృద్ధి కోసం తమ సేవలను కొనసాగిస్తున్నామన్నారు. రుణాలు తీసుకున్న మహిళలు సకాలంలో రుణాలను చెలించి మరికొందరికి సహకారంగా ఉండాలని కోరారు. ప్రజలకు ఇవ్వడమే కాని వారి నుండి ఎటువంటిది ఆశించలేదన్నారు. భవిషత్తులో మరిన్ని అభివృద్ధి, సేవా కార్యక్రమాలను చేపడతామని అన్నారు.

# ఓర్వకల్లు విజయవాడ మధ్య నూతనంగా విమాన సర్వీస్.

**ఆంధ్ర ప్రగతి ఓర్వకల్లు జులై 02:**



విజయవాడ – ఓర్వకల్లు ( కర్నూలు ) మధ్య నూతనంగా ఇండిగో విమాన సర్వీసు బుధవారం ప్రారంభోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ విమాన సర్వీస్ ప్రారంభంలో నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి, రాష్ట్ర మంత్రులు టీజీ భరత్, బి సి జనార్ధన్ రెడ్డి, ఎన్ ఎం డి ఫరూక్, పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితలు కలిసి విమాన ప్రయాణికులకు స్వాగతం పలికి, మొదటి విమాన ప్రయాణికుడుకు బోర్డింగ్ కార్డు అందజేశారు. ఢిల్లీ నుండి వర్చువల్ గా ఈ విమాన సర్వీస్ ను కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు ప్రారంభించారు. సోమవారం, బుధవారం, శుక్రవారం వారానికి 3 రోజుల పాటు ఓర్వకల్లు ( కర్నూలు )– విజయవాడ మధ్య ఈ విమాన సర్వీస్ ను ఇండిగో సంస్థ నడుపుతోందని, విజయవాడ నుంచి సాయంత్రం 4.50 గంటలకు ఓర్వకల్లు విమానాశ్రయంకు విమానం వచ్చి ఇక్కడి నుంచి 5.10 గంటలకు ప్రయాణికులతో విజయవాడకు బయలుదేరుతుందని, అతి త్వరలో ప్రతిరోజు సర్వీస్ నడిపేలా చర్యలు తీసుకుంటామని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు హామీ ఇచ్చినట్లు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇండిగో ఓర్వకల్లు స్టేషన్ మేనేజర్ మహమ్మద్ ఖాజ, ఎయిర్ ఇండియా ఓర్వకల్లు డైరెక్టర్ బి. విద్యాసాగర్ లు పాల్గొన్నారు.

# గ్రౌండ్ వాటర్ డిపార్ట్మెంట్లో
# డ్రైవర్ రంగనాయకులు పదవీ విరమణ.



**ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా జులై 02:** నంద్యాల గ్రౌండ్ వాటర్ డిపార్ట్మెంట్ లో సీనియర్ ప్రభుత్వ వాహన డ్రైవర్ విధులు నిర్వహించిన జి.యస్. రంగనాయకులు 30-06-2025 వ తేదీన పదవి విరమణ చేసిన సందర్భంగా, 02-07-2025 వ తేదీన పదవి విరమణ అభినందన సభ ఏర్పాటు చేయడమైనది. ఈ కార్యక్రమానికి ఆల్ ఇండియా ప్రభుత్వ వాహన డ్రైవర్ల సంఘం అధ్యక్షులు వై. నాగేశ్వరరావు మరియు నంద్యాల జిల్లా ప్రభుత్వ వాహన డ్రైవర్ల సంఘం అధ్యక్షులు యం. అబ్దుల్ ఖాదర్ తో పాటు ఉపాధ్యక్షులు శ్రీను, జాయింట్ కలెక్టర్ డ్రైవర్ రాజారావు, మాజీ అధ్యక్షులు మోహన్ రావు మరియు మహమ్మద్ హుస్సేన్, మాజీ ఉపాధ్యక్షులు, మాజీ సభ్యులు సామెల్ గారు మరియు అసోసియేషన్ సభ్యులు రంగనాయకులు, తిరుమల్, సుబ్బారెడ్డి, మద్దిలేటి, శివరామకృష్ణ, మెడికల్ డిపార్ట్మెంట్ కృష్ణ, అందరూ కలిసి డ్రైవర్ జి.యస్. రంగనాయకులు ని పూలమాలతో శాల్వాలతో ఘనంగా సత్కరించారు.

# విద్యుత్ ఘాతంతో యువకుడు మృతి.



**ఆంధ్ర ప్రగతి మహానంది జులై 02:** మహానంది మండలం తమ్మడపల్లె గ్రామానికి చెందిన కొలా శేషాద్రి (18) అనే యువకుడు ప్రమాదవశాత్తు విద్యుత్ ఘాతంతో మృతి చెందాడు. బుధవారం సాయంత్రం బంధువుల ఇంటికి వెళ్ళాడు. ఆ సమయంలో వర్షం కురుస్తుండగా, రేకుల షెడ్డుకు ఉన్న ఇనుప కమ్మెలపై సర్వీస్ వైర్ జాయింట్ ఉండడంవల్ల, స్తంభాలకు విద్యుత్ సరఫరా కావడంతో షాక్ కు గురై కింద పడిపోయాడు. వెంటనే కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం నంద్యాల ప్రభుత్వాసుపత్రికి తరలించగా, అక్కడ చికిత్స పొందుతూ కోలుకోలేక మృతి చెందాడని మండల విద్యుత్ శాఖ ఏఈ ప్రభాకర్ రెడ్డి తెలిపారు. ఘటన స్థలానికి చేరుకొని, యువకుడి మృతికి గల కారణాలపై ఆరా తీయగా, సర్వీస్ వైర్ డామేజ్ వల్లనే ప్రమాదం చోటుచేసుకుందని గుర్తించామని తెలిపారు. ప్రజలు ఇప్పటికైనా అప్రమత్తంగా ఉండాలన్నారు.తమ ఇళ్లల్లోని సర్వీస్ వైర్లు డామేజ్ ఉంటే వెంటనే విద్యుత్ సిబ్బందికి సమాచారం అందజేయాలని కోరారు.

# హెూమియోపతి పితామహుడు శామ్యూల్ హానిమన్ సేవలు చిరస్మరణీయం.

### సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి.



**ఆంధ్ర ప్రగతి డోన్ జులై 2:** జులై 2 న హెూమియోపతి పితామహుడు శామ్యూల్ హానిమన్ వర్ధంతి సందర్భంగాడోన్ పట్టణం లో సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి ఆధ్వర్యం హెూమియోపతి పితామహుడు శామ్యూల్ హానిమన్ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘణంగా నివాళులు అర్పించారు. వారిని స్మరించుకున్నారు. ఈ సందర్భంగా సామాజిక కార్యకర్త పి. మహమ్మద్ రఫి మాట్లాడుతూలిమన దేశ స్వాతంత్ర్య సమరయోధులను, శాస్త్రవేత్తలను ,మహనీయులను, సమాజానికి సేవలు అందించిన ప్రతి ఒక్కరిని స్మరించుకుంటూ వారి అడుగుజాడల్లో నడవాలని సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి కోరారు.హెూమియోపతి పితామహుడు శామ్యూల్ హానిమన్ 10-4-1755 న జన్మించారు. ఈయన జర్మనీకి చెందిన వైద్యుడు.వైద్య చరిత్రలో ప్రత్యామ్నాయ వైద్యమైన హెూమియో విధానాన్ని ప్రపంచానికి పరిచయం చేశాడు. అమూల్యమైన హెూమియో వైద్య విధానాన్ని భవిష్యత్ తరాలకు అందించడం కోసం తమ శరీరాలనే ప్రయోగశాలలుగా చేసుకొని మందులను తమపైనే ప్రయోగించుకొని రుజువుపరచి గ్రంథస్తం చేసిన డాక్టర్ హానిమన్, ఆయన శిష్యులను మానవజాతి ఎన్నటికీ మరువదు. డాక్టర్ హానిమన్ తన 88 వ ఏట 1843 జులై 2 వ తేదీన తుదిశ్వాస వదిలారు. సమాజానికి సేవలు అందించిన మహనీయులను అనుక్షణం స్మరించుకోవాలని సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి కోరారు.

# వైసీపీ రౌడీ రాజకీయాలు చేస్తే సహించం..!

### గత ఇదేళ్ళు ప్రజలకు ఏమి అభివృద్ధి చేశామో చెప్పుకోలేని దుస్థితి లో వైసీపీ నేతలు ఉన్నారు.

### వైసీపీ నాయకులు మళ్ళీ పాదయాత్ర పేరుతో తిరిగితే ప్రజలే చెప్పులు వేస్తారు.

### సీఎం చంద్రబాబు అభివృద్ధి, సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నారు.





**ఆంధ్ర ప్రగతి నందికొట్కూరు జులై 02:** గత ఇదేళ్ళ పాలనలో ప్రజలకు ఏమి అభివృద్ధి చేశామో చెప్పుకోలేని దుస్థితిలో వైసీపీ నాయకులు ఉన్నారని, వై ఎస్ జగన్ రౌడీ రాజకీయాలు మా ప్రభుత్వంలో చెల్లవని, వైసీపీ నాయకుల చెత్త రాజకీయాలు ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమానికి పాటుపడుతుందని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు.నంద్యాల జిల్లా నందికొట్కూరు మండలం దామగట్లగ్రామంలో బుధవారం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మాజీ సీఎం జగన్ రౌడీ రాజకీయాలు చేస్తే సహించమని, ప్రజల్లోకి వెళ్లి గత ఐదేళ్లలో ఏంచేశారో చెప్పాలని ఆమె డిమాండ్ చేశారు. వైసీపీ నాయకులు చెత్త రాజకీయాలు చేయాలని వస్తే ప్రజలు నమ్మే స్థితిలో లేరన్నారు. సీఎం చంద్రబాబు పాలనకు రాష్ట్ర ప్రజలందరి మద్దతు ఉందని, అందుకు ఉదాహరణ గత ఎన్నికల్లో వైసీపీకి మెజారిటీ ఇచ్చిన దామగట్ల అంటూ ఆ గ్రామ ప్రజలు, మహిళలచే ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి జై టీడీపీ, జై చంద్రబాబు, జై లోకేష్ అని నినాదాలు చేయించారు. మొదటి సంవత్సరం ఉమ్మడి పాలనలో ఏడాదికి మూడు వంట గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందించాం, పెన్షన్ పెంచి ప్రతి నెల 1వ తేదిననే ఇంటికి వచ్చి పంపిణి చేస్తున్నాం, తల్లికి వందనంతో ఇంట్లో చదువుకుంటున్న అర్హులైన వారికి డబ్బులు తల్లుల అకౌంట్ కే జమ చేస్తున్నాం, శాంతి భద్రతల్లో రాజీలేదని, అభివృద్ధి, సంక్షేమ దిశగా మా, మన అందరికి ఉమ్మడి ప్రభుత్వం ముందుకు వెళుతుందని, చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించేందుకే సీఎం చంద్రబాబు ఆదేశాలతో ఇంటింటికి వచ్చామని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు

నందికొట్కూరు మున్సిపల్ చైర్మన్ డి. సుధాకర్ రెడ్డి, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్. కాకరవాడ చిన్న వెంకటస్వామి, దక్షిణ మధ్య రైల్వే జోనల్ బోర్డు మెంబర్ నాగేశ్వరావు, పోతుల రఘురామిరెడ్డి, కౌన్సిలర్ చాంద్ భాషా, మురళీరెడ్డి, మాజీ సర్పంచ్ కృష్ణ, మొల్ల ఉసెన్ మియ్య, శైలజ, యరవల్ల శేషన్న, మనయ్య, నగ్ర ఉషనయ్య తదితర దామగట్ల ప్రజలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరికి గ్రామంలో ఘన స్వాగతం పలికారు.

# సుపరిపాలనలో తొలి అడుగు

**మంత్రాలయం జూలై3 ఆంధ్ర ప్రగతి** :-సీఎం నారా చంద్రబాబునాయుడు మరియు విద్య %ఒ% ఐటీ మంత్రి నారా లోకేష్ ఆదేశాల మేరకు మంత్రాలయం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ఎన్.రాఘవేంద్ర రెడ్డి బుధవారం మంత్రాలయం మండలం చెట్నీహళ్లి గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొని ఇంటింటికి టిడిపి ప్రభుత్వం చేసిన మంచి పనులను కరపత్రాల ద్వారా ప్రజలకు పంచుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడి మొదటి సంవత్సరంలోనే ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పెంచింది,దీపం పథకం కింద మూడు గ్యాస్ సిలిండర్ల పంపిణి,తల్లికి వందనం కింద ప్రతి విద్యార్థికి 15000,యువతకు డీఎస్సి నోటిఫికేషన్,అన్నాక్యాంటిన్ లు పునరుద్దరణ ఇలాంటి హామీలతో నెరవేర్చి ఇది మంచి ప్రభుత్వం అనిపించుకుంది అని తెలియచేసారు.ఈ కార్యక్రమంలో గోపాల్ రెడ్డి చావిడి వెంకటేష్ ,అశోక్ రెడ్డి, వరదరాజులు,నాగేష్, మల్లేష్ మాలపల్లి లక్ష్మన్న, శివ, చిదానంద మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో గోపాల్ రెడ్డి చావిడి వెంకటేష్ ,అశోక్ రెడ్డి, వరదరాజులు,నాగేష్, మల్లేష్ మాలపల్లి లక్ష్మన్న, శివ, చిదానంద మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# హాఫ్ ఇయర్లీ నేర నివేదిక సమావేశం ను

## ఏర్పాటు చేసిన నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా.

ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా క్రైమ్ జూలై 02: నిష్పక్షపాతంగా, పారదర్శకంగా ప్రజలకు సేవలు అందించడానికి ఎల్లప్పుడు జిల్లా పోలీసు శాఖ ముందు ఉంటుందని నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా తెలిపారు. 02-07-2025 న నంద్యాల జిల్లా ఎస్పీ క్యాంప్ కార్యాలయం సమావేశ హాలు నందు జిల్లా ఎస్పీ గారు హాఫ్ ఇయర్లీ కి సంబంధించిన నేర నివేదిక ప్రెస్ మీట్ ను నిర్వహించారు. 2024,2025 వ సంవత్సరాలలో జరిగిన నేరాలను ఒకదానితో ఒకటి పోల్చి, గతంతో పోలిస్తే ప్రస్తుతం కేసుల దర్యాప్తులో, నేర నియంత్రణలో, శాంతి భద్రతల పరిరక్షణలో ఎటువంటి పురోగతి సాధించాము అనే వాటిని అంకెలు, శాతాలతో సహా వివరించారు.

**హత్య నేరాలు.**
2024 సంవత్సరంలో 21 హత్య నేరాలు జరిగితే 2025 సంవత్సరంలో 11 హత్యలు జరిగాయి. దీనిని బట్టి చుస్తే 48% హత్య నేరాలు తగ్గాయి.

**ఉద్దేశపూర్వకంగా చేయనీ హత్యలు.**
2024 సంవత్సరంలో 06 నేరాలు జరిగినవి 2025 సంవత్సరంలో 03 నేరాలు మాత్రమే జరిగాయి. దీనిని బట్టి చుస్తే 50% హత్య నేరాలు తగ్గాయి

**కిడ్నాప్ లు.**
2024 సంవత్సరంలో 13 కిడ్నాప్ లు జరిగితే 2025 సంవత్సరంలో 06 కిడ్నాప్ లు జరిగాయి. దీనిని బట్టి చుస్తే 24% కిడ్నాప్ లు తగ్గాయి.

**అత్యాచార ఘటనలు.**
2024 సంవత్సరంలో 23 అత్యాచార ఘటనలు చోటుచేసుకొనగా 2025 సంవత్సరంలో 14 అత్యాచార ఘటనలు జరిగాయి. దీనిని బట్టి చుస్తే 39% అత్యాచార ఘటనలు తగ్గాయి.

**తీవ్ర ఘాత నేరాలు.**
2024 సంవత్సరంలో 40 తీవ్ర ఘాత నేరాలు జరిగితే 2025 సంవత్సరంలో 27 తీవ్ర ఘాత నేరాలు జరిగాయి. దీనిని బట్టి చుస్తే 33 % నేరాలు తగ్గాయి.

**సాధారణ ఘాత నేరాలు**
2024 సంవత్సరంలో 385 సాధారణ ఘాత నేరాలు జరిగితే 2025 సంవత్సరంలో 319 సాధారణ ఘాత నేరాలు జరిగాయి. దీనిని బట్టి చుస్తే 17 % నేరాలు తగ్గాయి.

**ప్రాపర్టీకి సంబంధించిన నేరాలు.**
డబ్బు కోసం హత్య చేసి కేసులు, దోపిడీ, బందిపోటు నేరాలు, రాత్రి సమయంలో జరిగిన దంగతనాలు పగలు సమయంలో జరిగిన దొంగతనాలు, సాధారణ దశగతనాల విషయంలో 2024 సంవత్సరంలో 179 నేరాలు జరిగితే 2025వ సంవత్సరంలో 154 నేరాలు జరిగాయి. పోలీస్ అధికారులు, సిబ్బంది విజిబుల్ పోలీసింగ్ నిర్వహిస్తూ, రాత్రి, పగలు సమర్థవంతంగా గస్తీలు నిర్వహించడం వలన 14% నేరాలు తగ్గాయి.

**ప్రాపర్టీ కి సంబంధించిన నేరాల ఛేదనలో పురోగతి.**
దొంగతనాలకి సంబంధించిన కేసులలో 2024 వ సంవత్సరంలో 179 కేసులు నమోదు అవ్వగా వాటిలో 89 కేసులను చేదించడం జరిగింది.2025 వ సంవత్సరంలో154 కేసులు నమోదు అవ్వగ వాటిలో 96 కేసులను ఛేదించడం జరిగింది.గత సంవత్సరంతో పోలిస్తే 12% దొంగతనం కేసులు చేదన పెరిగింది అంతే కాకుండా చోరి పొత్తు రికవర్ కూడా 62% పెరిగింది. దీనికి ప్రధాన కారణం సర్కిల్ ల పరిధిలో ఏర్పాటు చేసిన క్రైమ్ పార్టీలు సమర్థవంతంగా విధులు నిర్వహించడమే.

**మహిళల పట్ల జరిగిన నేరాలు.**
2024 సంవత్సరంలో 282 నేరాలు జరిగితే 2025 సంవత్సరంలో 243 నేరాలు జరిగాయి. క్షేత్ర స్థాయిలో తీసుకున్న అనేక ముందస్తు చర్యల వలన 14 % నేరాలు తగ్గాయి.

**పోక్సో కేసులు.**
2024 సంవత్సరంలో 31 నేరాలు జరిగితే 2025 వ సంవత్సరంలో 28 నేరాలు జరిగాయి. మహిళ పోలీసులతో పాఠశాలలో గుడ్ టచ్, బ్యాడ్ టచ్ ల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించడం వలన పోక్సో కేసులు 09 % తగ్గాయి.

**ఎన్ డి పి ఎస్ కేసులు.**
2024 సంవత్సరంలో మొత్తం 17 కేసులు రిపోర్టు అవ్వగా అందులో 58 మందిని అరెస్ట్ చేసి 42.4 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకొని 06 వాహనాలను సీజ్ చేయడం జరిగినది. అయితే నిఘా వ్యవస్థను మరింత ప్రతిష్ట పరిచిన జిల్లాలో గంజాయి, ఇతర మత్తు పదార్థాల అక్రమ రవాణా, విక్రయాలపై ఉక్కుపాదంమోపి విస్తృత తనిఖీలు నిర్వహించడంతో 2025 వ సంవత్సరంలో మొత్తం 09 కేసులు రిపోర్టు అవ్వగా అందులో 20 మంది నిందితులను అరెస్ట్ చేసి 15 కేజీల గంజాయిని, 03 వాహనాలను స్వాధీనం చేసుకోవడం జరిగింది.

**రోడ్డు ప్రమాదాలు.**
రోడ్డు ప్రమాదాలను తగ్గించడానికి ప్రత్యేక దృష్టి సారించిన జిల్లా ఎస్పీ నిత్యం రోడ్డు ప్రమాదాల గురించి సమీక్షిస్తూ పోలీస్ అధికారులు, సిబ్బంది బ్లాక్ స్పాట్స్, యాక్సిడెంట్ ప్రోన్ ఏరియాలలో విధులు నిర్వహిస్తూ వాహనదారులకు, ప్రజలకు రోడ్డు భద్రత నియమాల గురించి అవగాహన కల్పిస్తూ, ఒకసారి రోడ్డు ప్రమాదం చోటు చేసుకున్న ప్రదేశంలో మరోసారి అటువంటి ఘటనలు పునరావృతం కాకుండా వాహన వేగాలను నియంత్రించడానికి రేడియం స్టిక్కర్ అతికించిన బారికేడ్స్ లను ఏర్పాటు చెయ్యడం, సిగ్నల్స్ బోర్డ్ లను ఏర్పాటు చేయడం, స్పీడ్ బ్రేకర్లు వేయించడం వంటి అనేక రకాలైన ముందస్తు చర్యలు తీసుకొవడం జరిగింది.జిల్లా వ్యాప్తంగా రోడ్డు ప్రమాదాల నివారణకు విస్తృత చర్యలు తీసుకోవడం జరిగింది.

**డ్రంక్ అండ్ డ్రైవ్.**
2024 సంవత్సరంలో 1414 కేసులు నమోదు చేయగా 2025 సంవత్సరంలో 4330 కేసులు నమోదు చేసినారు.206% ఎక్కువగా కేసులు నమోదు చేసినారు.

**లోక్ అదాలత్ లో కేసుల పరిస్కారం.**
2025 సంవత్సరంలో 3696 కేసులను రాజీ మార్గం ద్వారా పోలీసు అదికారులు ఇరువైపుల కక్షిదారులకు కౌన్సిలింగ్ నిర్వహించి లోక్ అదాలత్ లో కేసులు పరిష్కరించడం జరిగింది.

**శక్తి ఎస్ ఓ ఎస్ యాప్.**
మహిళల భద్రత కోసం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన దిశ యాప్ వినియోగం, డౌన్లోడ్ లో



నంద్యాల జిల్లా 2025 లో ఇప్పటివరకు 36,557 యాప్ లను అనేక స్పెషల్ డ్రైవ్ ల ద్వారా పోలీస్ సిబ్బంది, మహిళా పోలీసుల సహకారంతో ప్రజల సెల్ ఫోన్ లలో నిక్షిప్తం చెయ్యడం జరిగింది.అంతేకాక స్కూల్,కాలేజీ ,పబ్లిక్ ప్రదేశాలలో 1076 అవగాహన కార్యక్రమాలను చెయ్యడం జరిగింది.

**సైబర్ క్రైమ్ కేసులు.**
జిల్లా వ్యాప్తంగా 2025 సంవత్సరంలో 10 కేసులలో 1,79,78,774/- రూపాయలు సైబర్ నేరగాళ్ళు ప్రజల సొమ్మును దోచుకోవడం జరిగింది.ఇందులో 07 కేసులలో 35,37,788/-రూపాయల ప్రజల సొమ్మును ఫ్రీజ్ చెయ్యడం జరిగింది.02 కేసులలో 15,15,300/- రూపాయలను ప్రజల ఖాతాలోకి జమ చెయ్యడం జరిగింది. 2025 సంవత్సరంలో పోలీసు "ప్రజా సమస్యల పరిస్కార వేదికకు" ప్రజలనుండి 1887 ఫిర్యాదులు రాగా వాటిలో 1686 ఫిర్యాదులను పరిస్కరించడం జరిగింది.

**డ్రోన్ ల బృందాల ఎన్ఫోర్స్మెంట్.**
2025 సంవత్సరంలో జిల్లా వ్యాప్తంగా డ్రోన్ కేమరాలను ఉపయోగించి భహిరంగంగా మధ్యం సేవించుచున్న వారిని కనిపెట్టి వారిపై 409 కేసులలో 420 మందిని అరెస్ట్ చేసి కోర్టునందు హాజరుపరచడం జరిగింది.అంతేకాక గ్రామ /పట్టణ శివారుప్రాంతాలలో పేకాట స్థావరాలను కనుగొని జూదం అడుచున్న వారిపై 04 కేసులు నమోదు చెయ్యడంతో పాటు 35 మందిని అరెస్ట్ చేసి వారి వద్ద నుండి 94,990/- రూపాయలను స్వాదినం చేసుకోవడం జరిగింది.

**పోలీసు సిబ్బంది సంక్షేమం కోసం తీసుకున్న చర్యలు**
జిల్లా ఎస్పీ పోలీస్ వ్యవస్థను బలోపేతం చేయడానికి మరియు సిబ్బంది సంక్షేమం కోసం తీసుకున్న చర్యలు గురించి మాట్లాడుతూ జిల్లాలో అనేక సమస్యలున్నప్పటికీ ఒకవైపు మౌలిక సదుపాయాలపై దృష్టి పెడుతూ, మరోవైపు సిబ్బందికి సంక్షేమానికి పెద్ద పీఠ వేశామని, పోలీసు శాఖలో మరణించిన సిబ్బంది యొక్క కుటుంబ సభ్యులకు, వారి పిల్లలకు ప్రభుత్వం తరపున రావాల్సిన ప్రయోజనాల విషయంలో ముందుండి స్పందించామని, వారికున్న సమస్యలను పరిష్కరించామని వారికి మేమున్నామని భరోసా కల్పిస్తూ అండదండగా ఉన్నామని తెలిపారు.
పోలీస్ సిబ్బంది సంక్షేమం కొరకు ప్రతి నెల చివరి శుక్రవారం గ్రీవెన్స్ డే నిర్వహించడం, అనారోగ్యంతో సిబ్బంది బాద పడకూడదని వారి సంక్షేమం కోసం మెడికల్ క్యాంప్ ను ఏర్పాటు చెయ్యడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తో పాటు నంద్యాల సబ్ డివిజన్ ఏ ఎస్ పి మంద.జావళి ఆల్ఫోన్స్ , ఆళ్లగడ్డ డి.ఎస్.పి ప్రమోద్ కుమార్, ఆత్మకూరు డిఎస్పి రామంజి నాయక్ పాల్గొన్నారు.

# జిఎస్టీ బాదుడుపై నోరు మెదపని కూటమి నేతలు

**జూలై2 ఆంధ్ర ప్రగతి :** జిఎస్టీ ఏ ముహూర్తాన వచ్చి చేరిందో కానీ ప్రజల నడ్డి విరుస్తోంది. ఎంతగా అంటే ఏది కొన్నా దానిపై అధిక మోతాదులో పన్నులకే సరిపోతోంది. చివరకు మనం ఆరోగ్యం కోసం తీసుకున్న ఇన్సూరెన్స్, సేవింగ్స్ కోసం తీసుకున్న జీవితభీమాలపైనా జిఎస్టీ తప్పడం లేదు. 12 నుంచి 18శాతం ముక్కుపిండి మరీ వసూలు చేస్తున్నారు. ఎన్‌డిఏ కూటమిలో ఉన్న టిడిపి, నితీశ్ కుమార్ పార్టీలతో సహా ఇతర చిల్లర పార్టీలు కూడా దీనిపై మోడీని నిలదీయడం లేదు. ప్రజలు పడుతున్న బాధలకన్నా ఆదాయం సమకూరడమే వారికి ముఖ్యమయ్యింది. ఎందుకంటే జిఎస్టీ ఎంత వసూలు అయితే అందులో సగం రాష్ట్రాలకు వెళుతుంది. దీంతో పెన్షన్లు, కిలో రూపాయి బియ్యం ఇవ్వడం వంటివి అలవాటు చేసుకున్నారు. పెన్షన్ల పంపిణీకి స్వయంగా సిఎం చంద్రబాబు వెళ్లడం, పెద్దపెద్ద మీటింగ్‌లు పెట్టడం, చెక్కులు అందించడం దారుణం కాక మరోటి కాదు. ప్రతినెలా ఇవి ఖాతాల్లో నమోదు అవుతాయి. వీటికోసం హెలికాప్టర్లు, ప్రత్యేక విమానాలు వేసుకుని వెళ్లి చెక్కులు అందించడం దుబారా ఖర్చు కాక మరోటి కాదు. ఇంతగా దుబారా జరుగుతున్న ఎవ్వరూ నిలదీయడం లేదు. దుబారా పథకాలతో ఓట్లు దండుకునే ఎత్తులు తప్ప రాజకీయ నాయకులకు దేశం, రాష్ట్ర, ప్రజల అభివృద్ధిపై చిత్తశుద్ధి లేకుండా పోయింది. దుబారాలపై పరస్పరం విమర్శలు చేసుకోవడం ఫ్యాషన్‌గా మారింది. ఇకపోతే క్వాంటమ్, పోలవరం, అమరావతి గురించి మాట్లాడుతున్న చంద్రబాబు జివెస్టీ వడ్డింపులపై మాట్లాడడం లేదు. ఎందుకంటే మోడీకి కోపం తెప్పించే ఏ పనీచేయక పోవడమే ఉత్తమమని భావిస్తున్నారు. గతంలో మోడీతో పెట్టుకుని ఐదేళ్లు అధికారానికి దూరంగా ఉన్న అనుభవం ఉంది. ఇకపోతే తాజా గాణాంకాల మేరకు రాష్ట్రంలో




జీఎస్టీ వసూళ్లు పెరిగాయి. ఈ ఏడాది జూన్‌లో రూ.2,591 కోట్ల నికర జీఎస్టీ వసూలైంది. 2017లో జీఎస్టీ అమల్లోకి వచ్చినప్పటి నుంచి జూన్ నెలకు ఇదే అత్యధికం. 2025-26 ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికంలో మొత్తం వసూలైన నికర జీఎస్టీ రూ.8,860 కోట్లు. గతేడాది జూన్‌లో వచ్చిన రూ.3,910 కోట్ల పన్ను ఆదాయం కంటే ఇది 6.58 శాతం ఎక్కువ. ఈ ఏడాది జూన్‌లో ఐజీఎస్టీ సెటిల్మెంట్ రూ.1,365 కోట్లు వచ్చింది. వృత్తి పన్ను రూ.29 కోట్ల నుంచి రూ.49 కోట్లకు పెరిగింది. లిక్కర్‌పై వ్యాట్ రూ.61 కోట్ల నుంచి రూ.86 కోట్లకు, పెట్రోలియం ఉత్పత్తులపై వ్యాట్ రూ.1,380 కోట్ల నుంచి రూ.1,435 కోట్లకు పెరిగింది. ఇవన్నీ బాబు లాంటి వారికి ఆనందం కలిగించేవే. ఎందుకంటే ఆదాయం వస్తే తమ వాటా కూడా వస్తుందన్న ఆనందం. అందుకే బాబు జివెస్టీపై నోరు మోఎదపడం లేదు. మోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వ్యాట్ స్థానంలో జీఎస్టీ పన్ను విధానాన్ని తీసుకొచ్చిన సంగతి తెలిసిందే. ఇది ప్రభుత్వానికి ఆదాయం పెరగటానికి తోడ్పడింది. గత పార్లమెంట్ సమావేశాల్లో ఇన్సూరెన్స్‌పై జివెస్టీ తగ్గించాలని కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ కోరినా నిర్మలా సీతారామన్ ఈసడించుకున్నారు. నిజానికి ప్రజల సమస్యలను తెలుసుకునే బదులు ఎదురుదాడి చేశారు. అయితే ప్రస్తుతం మధ్యతరగతి భారతీయులకు అనుగుణంగా పన్ను రేట్లలో తగ్గింపును అందించ బోతున్నట్లు వెల్లడైంది. అందుబాటులో ఉన్న సమాచారం ప్రకారం అనేక వస్తువుల ధరలను అధిక జీఎస్టీ బ్రాకెట్ నుంచి తక్కువ పన్నులకు మార్చాలని కేంద్ర ప్రభుత్వం కసరత్తు చేస్తున్నట్లు వెల్లడైంది. ఇదే నిజమైతే దీనిపై చర్చ చేయాలి. ఏయే రంగాల్లో ప్రజలు బాధపడుతున్నారో గుర్తించాలి. రాష్ట్రాల సిఎంలతో చర్చించాలి. అయితే ప్రస్తుతం మధ్య తరగతి, దిగువ మధ్య తరగతి ఆదాయం కలిగిన ప్రజల కోసం జీఎస్టీ పన్నుల విషయంలో కూడా పెద్ద మార్పులకు కేంద్రం శ్రీకారం చుడుతోందని సమాచారం. దీనికింద 12 శాతం కింద ఉన్న అనేక వస్తువులపై పన్నును 5 శాతానికి తగ్గించనున్నట్లు వెల్లడైంది. నిజంగా ఇలాంటి ఆలోచన ఉంటే అనేక రంగాలపై పన్ను శాతాన్ని అత్యదికంగా 5శాతానికి తగ్గిస్తే మేలు. ఇకపోతే పన్నుల్లో హేతుబద్దత లేకపోవడం వల్ల చిన్న,మధ్యతరగి ప్రజలు, కంపెనీలు జివెస్టీ కట్టుకోలేక దివాళా తీస్తున్నారు. వస్తువలపై డబుల్ డబుల్ పన్నులు పడుతున్నాయి. ఉప్పులు, పప్పులపై జివెస్టీ పడ్డాక కూడా ఇడ్లీ దోశలపై పన్నులు వాయిస్తున్నారు. మధ్యతరగతి ప్రజలు హోటల్‌కు వెళ్లి టిఫిన్ చేయలేని దుస్థితి నెలకొంది.

దేశంలో నిరుద్యోగ తీవ్రత చాలా ఎక్కువగా వుంది. దేశంలో పని చేయగలిగిన శ్రామికుల సంఖ్య 64 శాతానికి పెరిగిందని, కేవలం 37 శాతం మందికి మాత్రమే పనులు దొరికాయని ఓ నివేదిక తెలిపింది. యువతకు ఉపాధి కల్పించడం దేశం ఎదుర్కొంటున్న అతి పెద్ద సవాల్‌గా మారింది. సాంకేతిక పరిజ్ఞానం, కృత్రిమ మేధ ప్రభావంతో నిరుద్యోగం మరింత తీవ్రం కానుంది. ఐటి సేవల రంగాలలో తక్కువ నైపుణ్యం ఉంటే చాలన్న రీతిలో సాగుతోంది. ఐటి కంపెనీలు కూడా ఉద్యోగులను ఉన్న పళంగా తీసేస్తున్నాయి. ప్రధాని మోడీ చెబుతున్నట్లుగా 2047 నాటికి దేశం సమగ్రంగా అభివృద్ధి చెందాలంటే విద్యారంగం, వ్యవసాయరంగం కీలకమని నిపుణులు సూచిస్తున్నారు. అత్యధిక అక్షరాస్యత వున్న కేరళ తలసరి ఆదాయం దేశంలో మొదటి స్థానంలో వుంది. తర్వాత స్థానాల్లో తమిళనాడు, తెలంగాణ వున్నాయి. బీహార్ తలసరి ఆదాయం అతి తక్కువగా వుండడానికి అక్షరాస్యత కూడా ముఖ్య కారణమన్నారు. ఆరోగ్యం, సాంఘిక సంక్షేమం, గ్రామీణాభివృద్ధి రంగాలన్నింటికి నిధుల కేటాయింపులు తగ్గిపోతున్నాయి. మేక్ ఇన్ ఇండియా, మేడ్ ఇన్ ఇండియా నినాదాలను రాజకీయ ప్రచారం కోసం వాడుకుంటున్నారు. ప్రపంచీకరణ ఆర్థిక విధానాల వల్ల ప్రభుత్వ సేవలు కుదించుకుపోయాయి. పేద, మధ్య తరగతి వారికి వచ్చే అరకొర ఆదాయం నుండి విద్య, వైద్యానికి చేసే ఖర్చులు పెరిగిపోయాయి. ఉపాధి అవకాశాలు తగ్గిపోవడంతో పాటు పెరుగుతున్న నిత్యావసర సరుకుల ధరలు ప్రజల జీవితాలను తీవ్రంగా ప్రభావితం చేస్తున్నాయి. వీటిపై పన్నులు అంటే జివెస్టీ వసూళ్లు దారుణంగా ఉన్నాయి. ఆర్థిక అంతరాలను తగ్గించడానికి సంపన్నుల మీద పన్నులు వేయడానికి మోడీ ప్రభుత్వం సిద్ధంగా లేదు. పేదరికం లేని సమాజం కోసం ప్రణాళికలు అమలు చేయడం లేదు.

# టిబెట్ బౌద్ధగురువు ఎంపికలో చైనా జోక్యం సహించడం

## తన వారసత్వం కొనసాగాలా లేదా అన్నది ప్రజలే నిర్ణయిస్తారు

### సోషల్ మీడియాలో పోస్ట్ చేసిన దలైలామా

న్యూఢిల్లీ, **జూలై2 ఆంధ్ర ప్రగతి :** టిబెట్ బౌద్ధమత అత్యున్నత గురువు దలైలామా తాజాగా చైనాకు షాక్ ఇచ్చారు. 15వ దలైలామా ఎంపిక ప్రక్రియ కొనసాగుతుందని.. దానిని నిర్వహించే అధికారం గాడెన్ ఫోడ్రోంగ్ ట్రస్ట్‌కు మాత్రమే ఉందని తేల్చిచెప్పారు. ఈమేరకు ఆయన సోషల్ మీడియాలో పోస్టు పెట్టారు.తన వారసత్వం కొనసాగాలా, వద్దా అనే విషయాన్ని ప్రజలే నిర్ణయిస్తారని తాను 1969లోనే వెల్లడించినట్లు దలైలామా పేర్కొన్నారు. తాజా అభిప్రాయాల ఆధారంగా గాడెన్ ఫోడ్రోంగ్ ట్రస్ట్ మాత్రమే దలైలామా పునర్జన్మను నిర్ణయిస్తుందని.. ఈ ప్రక్రియలో మరెవరికీ జోక్యం చేసుకొనే అధికారం లేదని తేల్చిచెప్పారు. 2011 సెప్టెంబర్ 24నే తాను టిబెట్ బౌద్ధ మత పెద్దలు, నాయకులు, ఇతర సంస్థలతో భేటీ నిర్వహించి.. తన వారసుడి ఎంపిక కొనసాగించాలా..? అనే అంశంపై అభిప్రాయాలు కోరినట్లు పేర్కొన్నారు. దీనికి అన్నివర్గాల నుంచి సానుకూల స్పందనలు వచ్చాయన్నారు. స్పందించిన వారిలో టిబెట్ మతపెద్దలు, చైనాలోని వారు కూడా ఉన్నట్లు వెల్లడించారు. తన వారసత్వం భవిష్యత్తులో కొనసాగాలని వారంతా కోరుకున్నట్లు తెలిపారు.



చాలా ఏళ్ల క్రితం దలైలామా ఒక దశలో తనతోనే ఈ సంప్రదాయం ముగిసిపోతుందని ఆందోళన చెందారు. కానీ, ఆ తర్వాత తన పునర్జన్మ టిబెట్ బయట జరగొచ్చని చెప్పారు. టిబెట్‌ను గుప్పిట పెట్టుకోవడానికి తమ చెప్పుచేతల్లో ఉండే కీలుబొమ్మను దలైలామా వారసుడిగా ఎంపిక చేయాలని చైనా ఎప్పటినుంచో ఉబలాటపడుతోంది. ఆ ప్రాంతాన్ని 1950లో ఆక్రమించిన చైనా- ఆ తరవాత దాన్ని తన భూభాగంలోకి మార్చేందుకు ఎన్నో ప్రయత్నాలు చేసింది. ముఖ్యంగా చైనీస్ మూలాలున్న హన్ జాతి ప్రజలు ఇబ్బడిముబ్బడిగా టిబెట్‌లో స్థిరపడేలా చేసింది. ఆక్రమణ తరవాత లక్షల సంఖ్యలో అక్కడి చిన్నారులను దూర ప్రాంతాలకు తరలించి వారికి బ్రెయిన్ వాష్ చేసింది. అక్కడి పీఠభూమిలో విస్తారంగా బొగ్గు, రాగి, క్రోమియం, లిథియం, జింక్, సీసం, బోరాన్ నిక్షేపాలు ఉండడంతో వాటిపైనా చైనా కన్నేసింది. టిబెట్‌పై పట్టు కోసం భవిష్యత్తులో దలైలామా స్థానాన్ని కబ్జా చేయాలని చైనా భావించింది. ఆ స్థానం ఎంపికలో పంచయిన్ లామా పాత్ర చాలా కీలకం. టిబెట్‌లోనే ఉండిపోయిన పంచయిన్ లామా 1989లో అనుమానాస్పద స్థితిలో మరణించారు. ఆయనపై విష ప్రయోగం చేశారంటారు. పంచయిన్ లామా వారసుడిగా ఎంపికైన బాలుడిని తన అధీనంలో ఉంచుకొన్నట్లు కొన్నేళ్ల కిందట బీజింగ్ ప్రకటించింది. ఈ ఎత్తుగడలను గ్రహించిన దలైలామా తన పునర్జన్మ టిబెట్ బయట కూడా జరగొచ్చని ప్రకటించారు. దీంతోపాటు వారసుడిని ఎంపిక చేసే ప్రక్రియ కూడా తమదేనని తేల్చిచెప్పారు.

# కొవిడ్ వ్యాక్సిన్లతో ఎలాంటి సంబంధం లేదు

### వరుస గుడెపోటు మరణాలు

### పరిశోధనల వివరాలు వెల్లడించి ఆరోగ్య మంత్రిత్వ శాఖ

న్యూఢిల్లీ, **జూలై2 ఆంధ్ర ప్రగతి :** కరోనా మహమ్మారి తర్వాత దేశంలో ఆకస్మిక మరణాల సంఖ్య పెరుగుతుండటం ఆందోళన కలిగిస్తోంది. ముఖ్యంగా 40 ఏళ్ల లోపు వారు కూడా కార్డియాక్ అరెస్ట్‌తో ప్రాణాలు కోల్పోతుండటం కలవరపెడుతోంది. కర్నాటక లోని హసన్ జిల్లాలో వరుస గుండెపోటు మరణాలపై ఆందోళన వ్యక్తం అవుతోంది. ఈ నేపథ్యంలో




ఐసీఎంఆర్, ఎయిమ్స్ వంటి సంస్థలు దీనిపై పరిశోధనలు చేపట్టి కీలక విషయాలు వెల్లడించాయి. ఈ మరణాలకు, కొవిడ్ వ్యాక్సిన్లతోఎలాంటి సంబంధం లేదని తమ అధ్యయనాల్లో తేలినట్లు స్పష్టం చేశాయి. మునుపటి అనారోగ్య సమస్యల ప్రభావమే ఆయా వ్యక్తుల మరణాల్లో కీలక అంశమని పేర్కొన్నాయి. ఈమేరకు అధ్యయనాల నివేదికలను కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ తాజాగా ప్రకటించింది. జన్యుపరమైన సమస్యలు, జీవన శైలి, మునపటి అనారోగ్యాలు.. ఇలా ఏవైనా కావొచ్చు‘ అని అధ్యయనాల్లో తెలిపాయి. ఈ ఆకస్మిక మరణాలకు కొవిడ్ టీకాలే కారణమంటూ జరుగుతున్న ప్రచారం పూర్తిగా అవాస్తవమని, తప్పుదోవ పట్టించేవేనని పునరుద్ఘాటించాయి. ఆధారాల్లేకుండా చేసే ఇలాంటి ప్రచారాలు వ్యాక్సిన్లపై విశ్వసనీయతను దెబ్బతీస్తాయని ఆందోళన వ్యక్తంచేశాయి. కొవిడ్ మహమ్మారి సమయంలో ఈ టీకాల వల్లే ఎంతోమంది ప్రాణాలు నిలిచాయని గుర్తుచేశాయి. 18-45 ఏళ్ల వయసు వారిలో ఆకస్మిక మరణాలు సంభవించడంపై ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ (ఐసీఎంఆర్), నేషనల్ సెంటర్ ఫర్ డిసీజ్ కంట్రోల్ (ఎన్‌సీడీసీ), ఎయిమ్స్ పరిశోధనలు చేశాయి. 2023 మే-ఆగస్టు మధ్య 19 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లోని పలు ఆసుపత్రుల్లో సర్వే చేశాయి. ఆరోగ్యంగా కన్పించినప్పటికీ 2021 అక్టోబరు నుంచి 2023 మార్చి మధ్య ఉన్నట్టుండి మరణించిన వారి డేటాను పరిశీలించాయి. వీటిని అధ్యయనం చేసిన తర్వాత.. ఈ ఆకస్మిక మరణాలకు కొవిడ్ వ్యాక్సిన్లతో ఎలాంటి సంబంధం లేదని గుర్తించినట్లు ఆయా సంస్థలు వెల్లడించాయి.‘భారత్‌లో కొవిడ్ వ్యాక్సిన్లు సురక్షితం, సమర్థవంతమైనవి. వీటివల్ల దుష్ప్రభావాలు చాలా అరుదైన సందర్భాల్లో మాత్రమే కన్పించాయి. గుండె సంబంధిత ఆకస్మిక మరణాలకు అనేక కారణాలు ఉన్నాయి.

# పైరసీపై సైబర్ క్రైమ్ ఉక్కుపాదం : 65 సినిమాలు పైరసీ చేసిన కీలక వ్యక్తి అరెస్ట్!

**కొత్త సినిమాలను పైరసీ చేస్తున్న కిరణ్‌కుమార్ అనే వ్యక్తి అరెస్ట్**

**ఆంధ్రప్రదేశ్‌కు చెందిన వ్యక్తిగా గుర్తించిన సైబర్ క్రైమ్ పోలీసులు**

**ఇప్పటివరకు 65 చిత్రాలను పైరసీ చేసినట్లు ప్రాథమిక విచారణలో వెల్లడి**

**గేమ్ ఛేంజర్, కన్నప్ప వంటి భారీ చిత్రాలు సైతం పైరసీకి గురికావడంతో ఉక్కుపాదం**



**జూలై2 ఆంధ్ర ప్రగతి :** తెలుగు సినీ పరిశ్రమను పట్టి పీడిస్తున్న పైరసీపై సైబర్ క్రైమ్ పోలీసులు ఉక్కుపాదం మోపారు. విడుదలైన వెంటనే భారీ బడ్జెట్ చిత్రాలను లక్ష్యంగా చేసుకుని పైరసీకి పాల్పడుతున్న ఒక కీలక వ్యక్తిని అరెస్ట్ చేశారు. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన కిరణ్‌కుమార్‌ను బుధవారం అదుపులోకి తీసుకున్నట్లు పోలీసులు వెల్లడించారు. ప్రాథమిక దర్యాప్తులో ఇతను సుమారు 65 కొత్త సినిమాలను పైరసీ చేసినట్లు గుర్తించారు.కొంతకాలంగా టాలీవుడ్‌లో పైరసీ భూతం మళ్లీ విజృంభిస్తోంది. భారీ అంచనాలతో విడుదలైన ‘గేమ్ ఛేంజర్’ చిత్రం పైరసీకి గురికావడంతో తీవ్ర నష్టం వాటిల్లింది. అలాగే, ఇటీవల శ్రీవిష్ణు నటించిన ఒక కొత్త సినిమాతో పాటు, మంచు విష్ణు ‘కన్నప్ప’ చిత్రం కూడా పైరసీకి గురికావడంతో చిత్ర పరిశ్రమ పెద్దలు అప్రమత్తమయ్యారు. ఈ వరుస సంఘటనలతో రంగంలోకి దిగిన సైబర్ క్రైమ్ పోలీసులు, పైరసీ మూలాలపై ప్రత్యేక దృష్టి సారించారు.

ఈ క్రమంలోనే, సినిమా విడుదలైన మొదటి రోజే పైరసీ కాపీలను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేస్తున్న కిరణ్‌కుమార్‌ను పోలీసులు గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. భారీ బడ్జెట్ చిత్రాలనే లక్ష్యంగా చేసుకుని ఇతను పైరసీ కార్యకలాపాలు సాగించినట్లు గుర్తించారు.ఎన్నో ఏళ్లుగా సినీ పరిశ్రమకు పైరసీ తీవ్ర నష్టాలను కలిగిస్తోంది. నిర్మాతలు కోట్లాది రూపాయలు వెచ్చించి సినిమాలు తీస్తే, కొందరు వాటిని సులభంగా పైరసీ చేసి ఆన్‌లైన్‌లో ఉంచుతున్నారు. దీనిపై సినీ పెద్దలు ఎప్పటినుంచో పోరాటం చేస్తున్నప్పటికీ, ఈ సమస్య కొనసాగుతూనే ఉంది. కిరణ్‌కుమార్‌ను విచారించడం ద్వారా ఈ నెట్‌వర్క్‌లో ఉన్న మరికొందరిని కూడా అరెస్ట్ చేసే అవకాశం ఉంది.

# శ్రీశైలానికి కొనసాగుతున్న వరద ఉధృతి



శ్రీశైలం, **జూలై2 ఆంధ్ర ప్రగతి :** శ్రీశైలం జలాశయానికి వరద నీటి ప్రవాహం కొనసాగుతూనే ఉన్నది. జూరాల నుంచి శ్రీశైలానికి 83.224 క్యూసెక్కుల వరద వచ్చి చేరుతున్నది. అదే విధంగా జలాశయం పూర్తిస్థాయి నీటినిల్వ 885 అడుగులు కాగా ప్రస్తుతం ప్రస్తుత నీటిమట్టం 875.2 అడుగులు ఉండగా పూర్తిస్థాయి నీటిసామర్థ్యం 215.8 టీఎంసీలు కాగా ప్రస్తుతం 164.7 టీఎంసీలు ఉన్నాయి. శ్రీశైలం కుడి, ఎడమ గట్టు విద్యుత్ కేంద్రాలో విద్యుదుత్పత్తి కొనసాగుతున్నట్లు అధికారులు తెలిపారు. విద్యుత్ ఉత్తత్తి చేసి35,315 క్యూసెక్కులు దిగువన ఉన్న నాగార్జునసాగర్‌కు విడుదల చేస్తున్నారు.

# మీడియాతో ఆసక్తికర విషయాలను పంచుకున్న ధావన్




అభిమానులు ముద్దుగా 'గబ్బర్' అని పిలుచుకునే శిఖర్ ధావన్ అంతర్జాతీయ క్రికెట్ నుంచి త్వరగా రిటైర్ అయ్యారు. అయితే ఇంత త్వరగా వీడ్కోలు చెప్పాల్సి వస్తుందని ధావన్‌కు కూడా తెలియదు. కెరీర్ ప్రారంభంలో శిఖర్ ధావన్ ప్రదర్శన పెద్దగా ఆకట్టుకోలేదు. కానీ 2013లో శిఖర్ ధావన్ కెరీర్‌లో కొత్త మలుపు వచ్చింది. ప్రపంచం శిఖర్ ధావన్‌ను గుర్తించింది. తన టెస్ట్ అరంగేట్ర మ్యాచ్‌లోనే ఆస్ట్రేలియాపై అద్భుతమైన సెంచరీ చేసి.. తాను చాలా కాలం పాటు టీమిండియా కోసం ఓపెనింగ్ చేయబోతున్నానని నిరూపించాడు. శిఖర్ ధావన్ చాలా కాలం పాటు టీమిండియాకు ఓపెనింగ్ బ్యాటర్ గా వ్యవహరించాడు. కానీ త్వరలోనే శిఖర్ ధావన్ కెరీర్ ముగిసింది. అయితే భారత మాజీ క్రికెటర్ శిఖర్ ధావన్ తన ఆత్మకథ "ది వన్"ను ప్రకటించారు. తన ఆత్మకథ ప్రకటన సందర్భంగా ఓ ఆంగ్ల మీడియాతో శిఖర్ ధావన్ పలు ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. తన కెరీర్ త్వరగా ముగియడానికి కారణమైన ఆ ఇద్దరు ఆటగాళ్లు ఎవరో శిఖర్ ధావన్ స్వయంగా ఇప్పుడు చెప్పుకొచ్చాడు.యువ ఆటగాడు ఇషాన్ కిషన్ డబుల్ సెంచరీ చేసినప్పుడు తన కెరీర్ ముగియబోతుందని అర్థమైందని శిఖర్ ధావన్ చెప్పుకొచ్చాడు. తనను జట్టు నుంచి తొలగించినప్పుడు ఎవరినీ సంప్రదించలేదని వెల్లడించాడు. జట్టు నుంచి తొలగించాక ఎవరికీ ఫోన్ చేయలేదని.. అయితే కొంతమంది సహచరులు మాట్లాడి మద్దతు ఇచ్చారన్నారు. అయినా దీని గురించి అస్సలు నిరాశపడలేదని.. దానిని ఆస్వాదిస్తున్నట్లు శిఖర్ ధావన్ చెప్పుకొచ్చాడు.శిఖర్ ధావన్ మాట్లాడుతూ.. "శుభ్‌మన్ గిల్ ఆ సమయంలో మూడు ఫార్మాట్లలో మంచి ప్రదర్శన చేస్తున్నాడు. అయితే నేను వన్డే జట్టులో మాత్రమే ఉన్నాను. అప్పుడు నా కెరీర్ ఎక్కువ కాలం కొనసాగదని నాకు అర్థమైంది." అని శిఖర్ ధావన్ చెప్పుకొచ్చాడు. వన్డే ఫార్మాట్ శిఖర్ ధావన్‌కు అత్యంత అద్భుతంగా ఉంది. 2013 ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీలో శిఖర్ ధావన్ ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్‌గా నిలిచాడు. ఆ తర్వాత శిఖర్ ధావన్ 2015 వన్డే ప్రపంచ కప్, 2017 ఛాంపియన్స్ ట్రోఫీలో అత్యధిక పరుగులు చేశాడు.శిఖర్ ధావన్ కెరీర్ చాలా అద్భుతంగా ఉంది. శిఖర్ ధావన్ టీమిండియా కోసం 34 టెస్టులు, 167 వన్డేలు, 68 టీ20 మ్యాచ్‌లు ఆడాడు. 34 టెస్ట్ మ్యాచ్‌ల 58 ఇన్నింగ్స్‌లలో బ్యాటింగ్ చేస్తూ ధావన్ 2315 పరుగులు చేశాడు. ఇందులో 7 సెంచరీలు, 5 అర్ధ సెంచరీలు ఉన్నాయి. వన్డేలలో ధావన్ 6793 పరుగులు చేశాడు. ఇందులో 17 సెంచరీలు, 39 అర్ధ సెంచరీలు ఉన్నాయి. టీ20లలో శిఖర్ ధావన్ 1759 పరుగులు చేశాడు. ఇందులో 11 అర్ధ సెంచరీలు ఉన్నాయి.

## హాఫ్ సెంచరీతో కదం తొక్కిన జైస్వాల్..

# తొలి సెషన్‌లో భారత్ స్కోర్ !




ఎడ్జ్‌బాస్టన్ వేదికగా జరుగుతున్న రెండో టెస్ట్ మ్యాచ్ హోరాహోరీగా సాగుతోంది. టాస్ గెలిచిన ఇంగ్లాండ్ కెప్టెన్ బెన్ స్టోక్స్ ఈ మ్యాచ్ లో బౌలింగ్ ఎంచుకున్నాడు. ఇక ముందుగా బ్యాటింగ్ కు దిగిన భారత్%ౌ% తొలి సెషన్ ముగిసే సమయానికి 98/2తో నిలిచింది. ఓపెనర్ యశస్వి జైస్వాల్ మరోసారి అద్భుతంగా రాణిస్తూ 62లి పరుగులతో క్రీజులో ఉన్నాడు.ఇతర బ్యాటర్లంతా తడబడుతున్నప్పటికీ, జైస్వాల్ మాత్రం స్థిరంగా కనిపించాడు. ఈ క్రమంలో జైస్వాల్ తన 11వ టెస్ట్ అర్ధశతకాన్ని నమోదు చేశాడు. ఇంగ్లాండ్‌పై నాలుగో అర్ధశతకం కావడం విశేషం. అతనికి తోడుగా ప్రస్తుతం క్రీజులో కెప్టెన్ శుభ్‌మన్ గిల్ (1లి) ఉన్నాడు.ఓపెనర్లు కేఎల్ రాహుల్, జైస్వాల్ జాగ్రత్తగా ఆరంభించారు. అయితే రాహుల్ పూర్తిగా స్థిరపడలేకపోయాడు. క్రిస్ వోక్స్ తన అద్భుతమైన లెంగ్త్‌తో క్లీన్‌బౌల్డ్ చేయడంతో రాహుల్ 2 పరుగులకే వెనుదిరిగాడు.ఆ తర్వాత వచ్చిన కరుణ్ నాయర్ జైస్వాల్ కలిసి మంచి భాగస్వామ్యం నెలకొల్పారు. కానీ లంచ్‌కు ఒక ఓవర్ ముందు బ్రిడన్ కార్స్ కరుణ్‌ను అవుట్ చేశాడు.కాగా, ఈ మ్యాచ్ కు భారత్ ఈ మ్యాచ్ కోసం మూడు మార్పులు చేసింది. బుమ్రా, శార్దూల్ ఠాకూర్, సాయి సుదర్శన్‌లను తుది జట్టులోనుంచి తప్పించి%ౌ% నితీష్ కుమార్ రెడ్డి, వాషింగ్టన్ సుందర్, ఆకాష్ దీప్‌లకు అవకాశం ఇచ్చింది.

# అరంగేట్రంలోనే అదరగొట్టిన కోడి యూసుఫ్



సౌతాఫ్రికాకు ఓ కొత్త స్టార్ ప్లేయర్ దొరికేశాడు. జింబాబ్వేతో జరిగిన టెస్ట్ మ్యాచ్ లో అరంగేట్రం చేసిన యువ పేసర్ కోడి యూసుఫ్ తన బౌలింగ్‌తో అదరగొట్టేశాడు. తన బౌలింగ్‌తో బ్యాట్స్‌మెన్‌ను బెంబేలెత్తించి ఏకంగా మూడు వికెట్లు తీశాడు. తన బౌలింగ్ చూస్తుంటే సౌతాఫ్రికా దిగ్గజ పేసర్ డేల్ స్టెయిన్ గుర్తుకు వస్తున్నాడని అభిమానులు అంటున్నారు. మరి ఈ కోడి యూసుఫ్ ఎవరు అతని బ్యాక్‌గ్రౌండ్ ఏంటో వివరంగా తెలుసుకుందాం. కోడి యూసుఫ్ రాకతో సౌతాఫ్రికా టీం బౌలింగ్ విభాగానికి కొత్త బలం వచ్చి చేరింది. ఈ 27 ఏళ్ల యువ పేసర్ జింబాబ్వేతో జరిగిన టెస్ట్ మ్యాచ్‌లో ఆరంగేట్రంలోనే అద్భుతంగా బౌలింగ్ వేసి అందరి దృష్టిని తన వైపు తిప్పుకున్నాడు. తన 14 ఓవర్ల స్పెల్‌లో కేవలం 42 పరుగులు ఇచ్చి మూడు కీలక వికెట్లు పడగొట్టాడు. జింబాబ్వే కీలక బ్యాట్స్‌మెన్లు అయిన తకుడ్జ్వనషే కైటానో, నిక్ వెల్చ్, వెల్లింగ్‌టన్ మసకడ్జాను ఫెవీలియన్‌కు పంపాడు.సౌతాఫ్రికా తమ మొదటి ఇన్నింగ్స్‌ను 418 పరుగుల వద్ద డిక్లేర్ చేయగా, జింబాబ్వేను 251 పరుగులకే ఆలౌట్ చేయడంలో కోడి యూసఫ్ కీలక పాత్ర పోషించాడు. అతని ఈ బ్లాక్‌బస్టర్ అరంగేట్రం అభిమానులందరినీ ఆకట్టుకుంది. ముఖ్యంగా, అతని బౌలింగ్‌లో దక్షిణాఫ్రికా దిగ్గజ పేసర్ డేల్ స్టెయిన్ ను గుర్తుచేసే కొన్ని అంశాలు కనిపించాయని క్రికెట్ నిపుణులు అంటున్నారు. కోడి యూసఫ్ దక్షిణాఫ్రికాలోని క్నిస్నా పట్టణంలో ఏప్రిల్ 10, 1998న జన్మించాడు. ప్రస్తుతం తన వయసు 27 సంవత్సరాలు. జాతీయ జట్టులోకి రాకముందు, యూసఫ్ డొమెస్టిక్ క్రికెట్‌లో గౌటెంగ్, లయన్స్ జట్ల తరఫున ఆడాడు. ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లో యూసఫ్ తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నాడు. అతను ఆడిన 33 మ్యాచ్‌లలో ఏకంగా 103 వికెట్లు తీసి సత్తా చాటుకున్నాడు. ఈ అద్భుతమైన ప్రదర్శన కారణంగానే తనకు సౌతాఫ్రికా టెస్ట్ లో ఛాన్స్ దొరికింది. ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లో యూసఫ్ ఎనిమిది సార్లు నాలుగు వికెట్ల హాల్స్, నాలుగు సార్లు ఐదు వికెట్ల హాల్స్ సాధించాడు. ఈ సమయంలో తన ఎకానమీ 3.38గా ఉంది.కోడి యూసఫ్ దక్షిణాఫ్రికాకు చెందిన టీ20 లీగ్ %ూూ%20లో కూడా ఆడుతాడు. అతను పార్ల్ రాయల్స్ జట్టు తరఫున ఐదు మ్యాచ్‌లలో మూడు వికెట్లు తీశాడు. అయితే బౌలింగ్ ఎకానమీ మాత్రం 10గా ఉంది. పర్సనల్ లైఫ్ విషయానికి వస్తే, యూసుఫ్ సెప్టెంబర్ 2023 లో ఆష్లిన్ యూసుఫ్‌ను పెళ్లి చేసుకున్నారు. యూసఫ్ 2018లోనే తన టీ20 కెరీర్‌ను ప్రారంభించాడు. మపుమలంగ జట్టు తరఫున కెన్యాతో జరిగిన మ్యాచ్‌లో కూడా ఆడాడు. ప్రస్తుతం టెస్ట్ అరంగేట్రం చేయడం ద్వారా తను ఇంటర్నేషనల్ క్రికెట్లోకి అడుగుపెట్టాడు.

# సెప్టెంబర్ 5న ఆసియాకప్ 2025 ప్రారంభం!




సియా కప్ 2025లో ఈ ఏడాది సెప్టెంబర్‌లో జరగనున్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు సెప్టెంబర్ 4 లేదా 5న టోర్నీలో ప్రారంభం కానున్నట్లు సమాచారం. ఇక ఈ టోర్నీ ఫైనల్ మ్యాచ్.. సెప్టెంబర్ 21న జరగనుంది! ఈ టోర్నీ తటస్థ వేదిక యూఏఈలో జరుగుతుంది! భారత్ – పాకిస్థాన్ జట్ల మధ్య మ్యాచ్.. సెప్టెంబర్ 7న దుబాయ్‌లో జరగనున్నట్లు సమాచారం. ఈ టోర్నీ టీ20 ఫార్మాట్‌లో జరగనుంది. క్రికెట్ అభిమానులకు గుడ్‌న్యూస్. భారత్, పాకిస్థాన్ దేశాల మధ్య తలెత్తిన ఉద్రిక్తతల మధ్య సందిగ్ధంలో మారిన ఆసియా కప్ 2025పై కీలక అప్‌డేట్ వచ్చింది. ఈ టోర్నీలో త్వరలోనే ప్రారంభం కానుంది. ఈ మేరకు ఈ ఏడాది సెప్టెంబర్ 4 లేదా 5న ఈ టోర్నీకి తెరలేవనున్నట్లు తెలుస్తోంది. ఇక ఫైనల్ మ్యాచ్ సెప్టెంబర్ 21న జరగనున్నట్లు సమాచారం. ఆసియా కప్ 2025లో భారత్ వర్సెస్ పాకిస్థాన్ మ్యాచ్.. సెప్టెంబర్ 7న దుబాయ్‌లో జరగనున్నట్లు తెలుస్తోంది. నిజానికి ఆసియా కప్ 2025కు భారత్ ఆతిథ్యం ఇవ్వాల్సి ఉంది. కానీ భారత్–పాకిస్థాన్‌ల మధ్య నెలకొన్న ప్రస్తుత ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో, ఈ టోర్నమెంట్‌ను తటస్థ వేదికైన యూఏఈలో నిర్వహించాలని ఆసియా క్రికెట్ కౌన్సిల్ (ఏసీసీ) నిర్ణయించినట్లు తెలుస్తోంది. గతంలో ఛాంపియన్స్ ట్రోఫీ 2025 సమయంలో కుదిరిన ఒప్పందం ప్రకారం, భారత్–పాకిస్థాన్ మ్యాచ్‌లు తటస్థ వేదికలపై జరుగుతాయి. ఇదే రూల్‌ను ఆసియా కప్‌లో కూడా ఫాలో కానున్నారు.భారత్ వేదికగా 2026లో టీ20 ప్రపంచకప్ జరగనుంది. ఈ నేపథ్యంలో దానికి సన్నాహకంగా ఆసియా కప్ 2025ను టీ20 ఫార్మాట్‌లో నిర్వహించనున్నారు. ఈ ఆసియా కప్‌లో భారత్, పాకిస్థాన్, శ్రీలంక, బంగ్లాదేశ్, అఫ్ఘానిస్థాన్, యూఏఈ జట్లు పాల్గొంటాయి. గ్రూప్ దశ, సూపర్ ఫోర్, ఆపై ఫైనల్ మ్యాచ్‌లతో ఈ టోర్నమెంట్ జరగనున్నట్లు సమాచారం. భారత్, పాకిస్థాన్ ఒకే గ్రూప్‌లో ఉంటాయని, దీంతో అభిమానులు కనీసం 2 సార్లు ఈ దాయాదుల పోరును చూసే అవకాశం ఉందని తెలుస్తోంది. అదే జరిగితే సెప్టెంబర్ 14న మరోసారి భారత్, పాక్ తలపడతాయి. దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. రెండు దేశాల మధ్య ఉద్రిక్తతల మధ్య కొన్నేళ్లుగా భారత్, పాకిస్థాన్ జట్ల మధ్య ద్వైపాక్షిక సిరీస్‌లు జరగడం లేదు. కేవలం ఐసీసీ టోర్నీలు, ఆసియా కప్‌లో మాత్రమే తలపడుతున్నాయి. కానీ పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత భారత్ - పాకిస్థాన్‌ల మధ్య సంబంధాలు మరింత దిగజారాయి. దీంతో ఈ రెండు జట్ల మధ్య మ్యాచ్ ఉండకపోవచ్చని అంతా భావించారు. కానీ ఏసీసీ చొరవ.. ప్రసారకర్తలు, స్పాన్సర్‌ల విజ్ఞప్తి మేరకు ఈ టోర్నీలో పాల్గొనాలని భారత డిసైడ్ అయినట్లు తెలుస్తోంది.

# నెలకు రూ.4 లక్షలు చెల్లించాల్సిందే!



## • షమీకి షాకిచ్చిన హైకోర్టు

టీమ్‌ఇండియా సీనియర్ పేసర్ మహ్మద్ షమీకి కలకత్తా హైకోర్టు బిగ్ షాకిచ్చింది. తన విడిపోయిన భార్య హసీన్ జహన్‌కు భరణంగా నెలకు రూ.4 లక్షలు చెల్లించాలని ఆదేశించింది. 2018లోనే భరణం హసీన్ కోసం కోర్టును ఆశ్రయించారు. అప్పట్నుంచి ఈ వ్యవహారంపై వాదనలు జరగ్గా, ఈ మేరకు కలకత్తా హైకోర్టు తాజాగా తీర్పునిచ్చింది.అయితే ఇందులో రూ.1.50 లక్షలు తన మాజీ భార్య హసీన్‌కు, రూ.2.50 లక్షలు తన కూతురు ఐరాకు వ్యక్తిగత ఖర్చులు, ఇతర అవసరాలు వెళ్తుందని కోర్టు తీర్పులో పేర్కొంది. అయితే షమీ– హసీన్ దాదాపు ఏడేళ్ల నుంచి విడివిడిగా ఉంటున్నారు. ఈ క్రమంలో తాజా తీర్పు 2018 ఏడేళ్ల నుంచే వర్తిస్తుందని తెలిపింది. ఈ లెక్కన షమీ గత ఏడేళ్ల నుంచి నెలకు రూ.4 లక్షల చొప్పున భరణం చెల్లించాల్సి ఉంది. ఈ మొత్తం దాదాపు రూ.3.36 కోట్లు అవుతుంది. అయితే హసీన్ పిటిషన్‌పై గతంలో విచారణ జరిపిన జిల్లా సెషన్స్ కోర్టు షమీ నెలకు రూ. 50 వేలు (భార్యకు), రూ. 80 వేలు (కుమార్తెకు) చెల్లించాలని ఆదేశించింది. కానీ, ఈ తీర్పుపై హసీన్ అసంతృప్తి వ్యక్తం చేసింది. కుమార్తె భవిష్యత్ అవసరాల దృష్ట్యా భరణం నెలకు రూ.10 లక్షలు కావాలంటూ కలకత్తా హైకోర్టును ఆశ్రయించింది.హైకోర్టు సైతం ఆమె పిటిషన్‌ను పరిగణలోకి తీసుకుంది. ఇక షమీ ఆదాయం దృష్టిలో ఉంచుకొని, హసీన్‌కు భరణాన్ని పెంచాలని నిర్ణయించి, తాజాగా తీర్పు వెలువరించింది. అలాగే ఈ కేసును ఆరు నెలల్లోగా పరిష్కరించాలని కింది కోర్టుకు హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది.కాగా, మహ్మద్ షమీ– హసిన్ జహాన్ 2014లో వివాహం చేసుకున్నారు. ఈ జంటకు 2015లో ఐరా జన్మించింది. ఆ తర్వాత షమీ, జహాన్‌కు మధ్య మనస్పర్థలు పెరిగాయి. ఈ నేపథ్యంలో షమీపై జహాన్ 2018లో గృహహింస కేసు సైతం పెట్టింది. అప్పట్నుంచి వీరిద్దరూ విడివిడిగా ఉంటున్నారు. కూతురు ఐరా కూడా హసీన్ దగ్గరే ఉంటోంది.

# టీమ్ఇండియా క్రికెటర్లకు అలెర్ట్

## • హెూటల్ నుంచి బయటకు రావొద్దని ఆదేశం




అండర్సన్– తెందుల్కర్ టెస్టు సిరీస్‌లో రెండో మ్యాచ్‌కు రంగం సిద్ధమైంది. బుధవారం మధ్యాహ్నం 3.30 గంటలకు ఈ టెస్టు మ్యాచ్ ప్రారంభం కానుంది. బిర్మింగమ్‌లోని ఎడ్జ్‌బాస్టన్ వేదికగా ఈ మ్యాచ్ జరగనుంది. అయితే ప్రస్తుతం బర్మింగమ్‌లో ఉన్న భారత క్రికెటర్లను భద్రతాపరమైన కారణాలతో హెూటల్ నుంచి బయటకు రావొద్దని అక్కడి పోలీసులు సూచించారు. ప్రస్తుతం ఇది క్రీడా వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది.ఇంగ్లాండ్ పర్యటనలో రెండో టెస్టు నేపథ్యంలో టీమ్‌ఇండియా క్రికెటర్లు ఇప్పటికే బర్మింగమ్ చేరుకున్నారు. ఈ క్రమంలో మంగళవారం బర్మింగ్‌హామ్ నడిబొడ్డున సెంటినరీ స్క్వేర్‌లో అనుమానాస్పద వస్తువు కనిపించడంతో భారత క్రికెట్ జట్టును హెూటల్ లోపలే ఉండాలని పోలీసులు కోరారు. ఈ విషయాన్ని బీసీసీఐ వర్గాలు కూడా ధ్రువీకరించాయి. అనుమానాస్పద వస్తువు కారణంగా సెంటనరీ స్క్వేర్‌ను ఆధీనంలోకి తీసుకున్నట్లు బర్మింగ్‌హామ్ సిటీ సెంటర్ పోలీసులు తెలిపారు.అలాగే సమీపంలో పలు భవనాలను ఖాళీ చేయించామని ఆ వైపు రావొద్దని పోలీసులు కోరారు. భారత క్రికెట్ జట్టు సభ్యులు తమ హెూటల్ సమీపంలో తిరిగే అవకాశం ఉండడంతో ముందు జాగ్రత్తగా వారిని బయటకు రావొద్దని కోరారు. మంగళవారం కెప్టెన్ శుభమన్ గిల్ సహా 8మంది ఆటగాళ్లు ఎడ్జ్‌బాస్టన్‌లో ట్రైనింగ్ సెషన్‌లో పాల్గొనగా మిగిలిన 10 మంది విశ్రాంతి తీసుకున్నారు. గంట తర్వాత సెంటినరీ స్క్వేర్‌లో నిర్బంధం ఎత్తేశామని రాకపోకలకు అనుమతిస్తున్నట్లు పోలీసులు సోషల్ మీడియాలో ప్రకటించారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక





# అఖండ 2 కోసం సర్ ప్రైజింగ్ యాక్టర్..!

గాడ్ ఆఫ్ మాసెస్ నందమూరి బాలకృష్ణ ప్రస్తుతం అఖండ 2 సినిమా చేస్తున్నారు. బోయపాటి శ్రీను డైరెక్షన్ లో తెరకెక్కుతున్న ఈ సినిమా భారీ అంచనాలతో వస్తుంది. అఖండ సినిమా బ్లాక్ బస్టర్ కాగా దానికి కొనసాగింపుగా అఖండ 2 వస్తుంది. ఈ సినిమాను 14 రీల్స్ ప్లస్ బ్యానర్ లో గోపీ ఆచంట, రామ్ ఆచంట భారీ బడ్జెట్ తో నిర్మిస్తున్నారు. అఖండ 2 లో కాస్టింగ్ నందమూరి ఫ్యాన్స్ తో పాటుగా ఆడియన్స్ ని సర్ ప్రైజ్ చేస్తుంది. సినిమాలో ప్రగ్యా జైశ్వాల్ తో పాటు సంయుక్త మీనన్ కూడా నటిస్తున్న విషయం తెలిసిందే. ఇక లేటెస్ట్ గా సినిమాలో ఒక ఇంపార్టెంట్ రోల్ లో బాలీవుడ్ నటిని తీసుకుంటున్నట్టు తెలుస్తుంది. బాలీవుడ్ స్టార్ సల్మాన్ ఖాన్ నటించిన సూపర్ హిట్ సినిమా భజరంగి భాయిజాన్ సినిమాలో నటించిన చైల్డ్ ఆర్టిస్ట్ హర్షాలి మల్హోత్రా అఖండ 2లో ఛాన్స్ అందుకుంది. సినిమాలో ఒక మంచి పాత్రలో ఆమె నటిస్తుందని తెలుస్తుంది. దీనికి సంబంధించిన అఫీషియల్ అనౌన్స్ మెంట్ మేకర్స్ ప్రకటించారు. అఖండ 2 లో హర్షాలి జనని అనే పాత్రలో కనిపించనుంది. చైల్డ్ ఆర్టిస్ట్ గా సల్మాన్ తో నటించిన ఆమె ఇప్పుడు అఖండ 2 లో నటించడం మూవీ లవర్స్ ని సర్ ప్రైజ్ చేస్తుంది. అఖండ 2 సినిమా పాన్ ఇండియా రిలీజ్ అవుతున్న సందర్భంగా హర్షాలికి ఇది కలిసి వచ్చే పాత్ర అవుతుందని చెప్పొచ్చు. బోయపాటి శ్రీను అఖండ 2 విషయంలో ఎక్కడా కాంప్రమైజ్ అవ్వట్లేదు. బాలయ్య బర్త్ డే నాడు రిలీజ్ చేసిన టీజర్ కు మంచి రెస్పాన్స్ వచ్చింది. ఈ సినిమాను దసరా కానుకగా సెప్టెంబర్ 25న రిలీజ్ ఫిక్స్ చేశారు. బాలయ్య ఫ్యాన్స్ కి మరోసారి ఐ ఫీస్ట్ అందించేలా అఖండ 2 ఉంటుందని తెలుస్తుంది. ఇక అఖండ 2 కోసం థమన్ మరోసారి డ్యూటీ ఎక్కేశాడని తెలుస్తుంది. సినిమాలో తెర మీద సీన్స్ కి అతను ఇచ్చే బిజిఎం నెక్స్ట్ లెవెల్ లో ఉండబోతుందని తెలుస్తుంది. అఖండ 2 కాస్టింగ్ విషయంలో ఆడియన్స్ ని సినిమాపై మరింత ఆసక్తి పెంచేలా చేస్తుంది. మరి సినిమాపై పెరుగుతున్న ఈ అంచనాలు చూస్తుంటే పాన్ ఇండియా లెవెల్ లో అఖండ 2 సంచలనాలు సృష్టించేలా ఉందని చెప్పొచ్చు.



# కళ్లు చెదిరే విజువల్స్‌తో ప్రోమో

పాన్ ఇండియా నిర్మాణ సంస్థ హొంబలే ఫిల్మ్స్%ౠ% క్లీమ్ ప్రొడక్షన్స్‌తో కలిసి ప్రతిష్టాత్మకమైన, సెన్సేషనల్ వెంచర్ మహావతార్ సినిమాటిక్ యూనివర్స్ (ఎంసియు) కోసం చేతులు కలిపింది. ఈ విజనరీ యానిమేటెడ్ ఫ్రాంచైజీ విష్ణువు దశ అవతారాల పురాణ గాథకు జీవం పో స్తుంది. ఇది అత్యాధునిక యానిమేషన్, భారతీయ పురాణాల బేస్డ్ కంటెంట్‌లో ఇంతకు ముందు ఎ న్నడూ ప్రయత్నించని సినిమాటిక్ స్కేల్‌తో అల రించబోతోంది.దర్శకుడు అశ్విన్ కుమార్ దర్శ కత్వంలో శిల్పా ధావన్, కుశాల్ దేశాయ్, చైతన్య దేశాయ్ నిర్మిస్తున్న మహావతార్ నరసింహ, మొదటి భాగం జూలై 25, 2025న ఐదు ప్రధాన భారతీయ భాషలలో అత్యాధునిక 3డి ఫార్మాట్‌లో విడుదల కానుంది. తాజాగా విడుదలైన ప్రోమో ప్రపంచాన్ని గందరగోళంలోకి నెట్టే ప్రమాదం ఉన్న హిరణ్యకశిపుడిని పరిచయం చేస్తుంది. కళ్లు చెదిరే విజువల్స్, అద్భుతమైన సంగీతం, కాలాన్ని ప్రతిధ్వనించే పౌరాణిక వైభవంతో ఈ ప్రోమో అధర్మం రాజ్యమేలుతున్న యుగం యొక్క తీవ్రతను చూపిస్తోంది.

# నటనను వదిలేశానంటూ రూమర్లు

## అలాంటిదేమీ లేదన్న నటి కోమలి ప్రసాద్



లుగు చిత్రసీమలో తనదైన ముద్ర వేసుకుని నటిగా మంచి గుర్తింపు తెచ్చుకుంది కోమలి ప్రసాద్. ఇటీవల నాని 'హిట్ 3' మూవీలో ముఖ్యపాత్ర పోషించిన ఈ ముద్దుగుమ్మ, త్వరలో 'శశివదనే' చిత్రంతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. అయితే ఈ నేపథ్యంలో సోషల్ మీడియా వేదికగా ఆమె గురించి కొన్ని అబద్దపు పుకార్లు చక్కర్లు కొడుతున్నాయి. నటనకు గుడ్ బై చెబుతూ డాక్టర్ వృత్తిలోకి మారిపోయింది అని పుకార్లు వినిపించడంతో, కోమలి తానే స్వయంగా స్పందించారు.. 'అందరికీ నమస్కారం. ఇటీవల నా గురించి డాక్టర్‌గా మారిపోయానని, నటనను పూర్తిగా వదిలేశానని కొన్ని అసత్య వార్తలు ప్రచారంలో ఉన్నాయి. కొందరు ప్రముఖ మీడియా సంస్థలు కూడా దీనిని నిజమైందన్నట్లుగా ప్రచారం చేయడం బాధాకరం. ఇది పూర్తిగా అసత్యం. నిజానికి ఎన్నో కష్టాలను ఎదుర్కొంటూ సినిమాల్లో నా స్థానం సంపాదించుకున్నాను. ఆ శివుని ఆశీస్సులతో నా నటనా ప్రస్థానం కొనసాగుతోంది. ఈ రకమైన రూమర్లు నాలోను, నా శ్రేయోభిలాషుల్లోను అనవసరంగా ఆందోళన కలిగిస్తున్నాయి. ఇలాంటి తప్పుడు వార్తలు వ్యాప్తి చెందకూడదని మనస్ఫూర్తి వేడుకుంటున్నాను. అందుకే ఈ పోస్ట్ ద్వారా నిజాన్ని మీ అందరితో పంచుకోవాలనుకున్నాను. నటన నాకు ఒక్క ఉద్యోగం మాత్రమే కాదు.. అది నా జీవన విధానం. చివరి శ్వాస వరకు నేను నటనతోనే జీవించాలనుకుంటున్నాను. ప్రస్తుతం కొత్త స్క్రిప్ట్‌లను ఎంతో జాగ్రత్తగా ఎంపిక చేసుకుంటున్నాను. త్వరలోనే మీ అందరినీ గర్వపడేలా చేసే కొత్త ప్రాజెక్ట్‌ల వివరాలతో మీ ముందుకు వస్తాను. నా ప్రయాణంలో వెన్నెముకలా నిలిచిన నా శ్రేయోభిలాషులకు, నన్ను నమ్మిన ప్రతి ఒక్కరికి నా హృదయపూర్వక ధన్యవాదాలు' అని కోమలి ప్రసాద్ తేల్చిచెప్పింది.

# వార్-2ను తెలుగులో రిలీజ్ చేయనున్న నాగవంశీ



యంగ్ టైగర్ ఎన్టీఆర్ భారీ యాక్షన్ మూవీ వార్ 2. బాలీవుడ్ స్టార్ హృతిక్ రోషన్ తో కలిసి స్క్రీన్ షేర్ చేసుకోబోతున్నాడుఇప్పటికే రిలీజ్ అయిన పోస్టర్స్, గ్లిమ్స్ సినిమాపై అంచనాలు భారీగా పెంచేశాయి. ఎన్టీఆర్, హృతిక్ మధ్య వచ్చే యాక్షన్ ఎపిసోడ్స్ ఫ్యాన్స్ కు విజువల్ ఫీస్ట్ ఇస్తాయని యూనిట్ కూడా బలంగా నమ్ముతోంది. యష్ రాజ్ ఫిల్మ్ నిర్మిస్తున్న ఈ భారీ చిత్రం ఏడాది ఆగస్టు 14 న ఈ సినిమా వరల్డ్ వైడ్ రిలీజ్ కానుంది. ఈ సినిమా తెలుగు రైట్స్ ను సితార ఎంటె÷-టంల్గ÷నమెంట్స్ నాగవంశి సుమారు రూ. 90 కోట్లకు కొనుగులు చేసారు. తెలుగు సినిమా చరిత్రలో ఒక నాన్ తెలుగు సినిమాకు ఈ ధర పలకడం హిస్టరీ. కేవలం ఎన్టీఆర్ నటిస్తుండడంతోనే ఆ రేట్ పలికిందనేది వాస్తవం. అనుగుణంగానే వార్ 2 తెలుగు స్టేట్స్ రిలీజ్ ను అదే స్థాయిలో రిలీజ్ చేసేందుకు ప్లాన్ చేస్తున్నాడు నాగవంశీ. ఆగస్టు 14న తెల్లవారు జామున షోస్ వేసేలా ఎ÷-లాన్ చేస్తున్నాడట. ఇప్పటికే అందుకు అందుకోసం థియేటర్స్ తో చర్చలు కూడా చేస్తున్నారట. భారీ యాక్షన్ ఎంటె÷-టంల్గ÷నర్ గా వస్తున్న వార్ 2 ను తెలుగు రాష్టాల్లో మొదటి రోజు బి÷-గగెస్ట్ నంబర్స్ ఉండబోతున్నాయి. అలాగే తమిళ సుపర్ స్టార్ రజనీకాంత్, లోకేష్ కనకరాజ్ కాంబోలో వస్తున్న పాన్ ఇండియా బి÷-గగెస్ట్ మల్టీస్టారర్ కూలీతో పోటీగా రిలీజ్ అవుతుంది వార్ 2.




# శృతితో విభేదాలు లేవు

## -అడివి శేష్





టాలీవుడ్ హీరో అడివి శేష్ నటిస్తున్న యాక్షన్ థ్రిల్లర్ 'డెకాయిట్' సినిమా నుంచి శృతిహాసన్ తప్పుకోవడంపై వస్తున్న వదంతులకు ఆయన స్వయంగా తెరదించారు. చిత్ర బృందంతో విభేదాల కారణంగానే శృతి ఈ ప్రాజెక్ట్ నుంచి వైదొలిగారంటూ జరుగుతున్న ప్రచారంలో ఏమాత్రం నిజం లేదని అడివి శేష్ స్పష్టం చేశారు. కేవలం డేట్ల సర్దుబాటు సమస్య వల్లే ఈ మార్పు జరిగిందని ఆయన వివరించారు.ఈ విషయంపై అడివి శేష్ మాట్లాడుతూ, "శృతి హాసన్ మరో ప్రతిష్ఠాత్మక చిత్రం 'కూలీ'లో నటిస్తుండటంతో మా సినిమాకు డేట్స్ కేటాయించడంలో ఇబ్బందులు తలెత్తాయి. రెండు సినిమాల షూటింగ్స్ ఒకేసారి రావడంతో ఆమె 'డెకాయిట్'కు పూర్తిస్థాయిలో సమయం ఇవ్వలేకపోయారు. అందుకే పరస్పర అంగీకారంతోనే ఆమె ఈ ప్రాజెక్ట్ నుంచి తప్పుకున్నారు. మా మధ్య ఎలాంటి గొడవలు గానీ, మనస్పర్థలు గానీ లేవు" అని తేల్చిచెప్పారు. ఈ ప్రకటనతో గత కొద్ది రోజులుగా సోషల్ మీడియాలో జరుగుతున్న ఊహాగానాలకు ముగింపు పలికినట్లయింది.షెనియల్ డియో దర్శకత్వంలో 'డెకాయిట్' సినిమా ఒక ఇంటెన్స్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతోంది. మొదట ఈ చిత్రంలో అడివి శేష్ సరసన శృతి హాసన్‌ను కథానాయికగా ఎంపిక చేసి, కొంత భాగం చిత్రీకరణ కూడా జరిపారు. అయితే అనూహ్యంగా ఆమె తప్పుకోవడంతో, ఆమె స్థానంలో ప్రముఖ నటి మృణాల్ ఠాకూర్‌ను తీసుకున్నారు.ప్రస్తుతం ఈ చిత్రంలో అడివి శేష్, మృణాల్ ఠాకూర్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. వీరిద్దరి మధ్య కెమిస్ట్రీ తెరపై ఎలా ఉండబోతుందనే దానిపై ప్రేక్షకుల్లో ఆసక్తి నెలకొంది. అడివి శేష్ తన గత చిత్రాల మాదిరిగానే ఈ సినిమాతో కూడా ప్రేక్షకులకు ఒక కొత్త అనుభూతిని అందించడానికి సిద్ధమవుతున్నారు.